**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి: 03 సంచిక: 50 ఎడిటర్: చింతమనేని అనిల్ కుమార్ గురువారం జులై 10 2025 పేజీలు: 8 వెల: రూ. 3/-

Vijayawada, Visakhapatnam, Ongole, Chittoor, Kadapa, Tirupati kurnool, Nandyal, Hyderabad, Anantapur,




# వ్యవస్థీకృత దోపిడీ

## రాజకీయ నాయకుల కొత్త బంధం

### తెర వెనుక భాగస్వామ్యం, తెర ముందు విమర్శలు

### ప్రైవేట్ ముసుగులో మద్యం మాఫియా ?

### ఉచితం పేరుతో ఇసుక, మట్టి వందల కోట్ల దందా

### ప్రభుత్వం మారినా మారని నేతల తీరు !

"సాధారణంగా రాజకీయ నాయకులకు అనుచరులు, ఆప్తులు, బంధువులు ఉండటం సహజం. అయితే ఇప్పుడు "ప్రాణం కంటే మించి" మారిన ఓ కొత్త రిలేషన్ పుట్టుకొచ్చింది అదే "డబ్బు" .. "డబ్బులు ఊరికే రావన్న" ఒక ప్రకటన స్ఫూర్తితోనే ఈ నేతలు "తెర ముందు కొట్టుకుందాం, తెర వెనుక పంచుకుందాం" అన్న మాదిరిగా చేతులు కలిపారని ఆరోపణలున్నాయి. బయటకు మాత్రం స్ఫూర్తిదాయకమైన మాటలు చెబుతూ, "నా పేరిట ఒక్క కంపెనీ అయినా ఉందా? ఒక్క మద్యం దుకాణం అయినా ఉందా?" అంటూ తేలికపాటి సమాధానాలిస్తున్నారని, కానీ తెర వెనుక బినామీలను పెట్టి "మేమున్నాం గో హెడ్" అంటూ ప్రోత్సహిస్తున్నారు"

**అమరావతి జులై 09 పెన్ సత్తా:** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవస్థీకృత దోపిడీ పరాకాష్టకు చేరుకుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పైకి విమర్శలు, అంతర్గతంగా సహకారం అందించుకోవడం ద్వారా కోట్లాది రూపాయల ప్రజా ధనం దోచుకుంటున్నారని విస్తృతమైన చర్చ జరుగుతోంది. "నీకింత, నాకింత" అన్న చందంగా వాటాలు వేసుకుని, అడ్డగోలు దోపిడీకి తెర తీశారన్నది విశ్లేషకుల మాట. ముఖ్యంగా, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు కోరలు చాచి, వందల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాయని తెలుస్తోంది. రోజువారీ ఆదాయం, కమీషన్ల రూపంలో భారీ ఎత్తున నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపణలున్నాయి.

**మద్యం మాఫియా: ప్రైవేట్ ముసుగులో ప్రభుత్వ ప్రమేయం?**

గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడపగా, అప్పుడు ప్రభుత్వ పెద్దలే దోపిడీ చేశారన్న ఆరోపణలున్నాయి. ఇప్పుడు మద్యం దుకాణాలు ప్రైవేటు వ్యక్తుల చేతికి వెళ్లినప్పటికీ, పరిస్థితిలో పెద్దగా మార్పు లేదని తెలుస్తోంది. కేవలం మద్యం వ్యాపారులు మాత్రమే కాకుండా, తెర వెనుక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారని సమాచారం. పెట్టుబడి పెట్టేందుకు అధికార

మిగతా 2లో

ఆ మూడు దేశాల కలయిక

# భారత భద్రతకు ముప్పు

### పాక్ గడ్డపై చైనా ఆయుధ తయారీ యూనిట్లు

### చైనాతో పాక్ వ్యూహాత్మక స్నేహాన్ని మరువకూడదు

### చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్

చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల కలయిక భారత్ సుస్థిరత, భద్రతకు తీవ్ర సవాళ్లను సృష్టించగలదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని పలు దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అదునుగా చేసుకొని, వాటిపై విదేశీ శక్తులు పట్టును పెంచుకునే ముప్పు ఉందన్నారు.



2

# ఈసీకి కూడా చట్టం వర్తిస్తుంది

### ఎన్నికల కమిషన్ రాజ్యాంగాన్ని కాపాడాలి

### బిహార్‌లో ఓట్ల రిగ్గింగ్ జరగనివ్వం

### బిహార్ బంద్ ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ



2

# మూడు రోజులు వర్షాలు

### రాగల మూడు రోజుల పాటు వర్షాలు

### గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు

### ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం



2

ఈశాన్య అరేబియా సముద్ర ప్రాంతం నుంచి గంగా పరివాహక పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో అల్పపీడన సంబంధిత ఉపరితల ఆవర్తనం వరకు ద్రోణి విస్తరించింది. దక్షిణ గుజరాత్ ప్రాంతం, ఉత్తర మధ్య మహారాష్ట్ర, విదర్భ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 4.5 నుంచి 7.6 కిలోమీటర్ల మధ్య ద్రోణి విస్తరించి ఉన్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# అలజడికి వైఎస్సార్సీపీ ప్లాన్

### జగన్ కుట్రల్ని తిప్పికొట్టాలి

### మంత్రులు జరుగుతున్న పరిణామాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నిత్యావసర ధరలు ఏడాది కాలంలో గణనీయంగా తగ్గించాం

### సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి:** వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం పర్యటనపై కేబినెట్ భేటీ అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించారు. తోతాపురి మామిడి కొనుగోళ్లు 80 శాతం పూర్తయ్యాక జగన్ బంగారుపాళ్యంలో హడావిడి చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. వైఎస్సార్సీపీ రైతు పొలం నుంచి తీసుకొచ్చిన మామిడిని ఉద్దేశపూర్వకంగా కింద పోయించి అలజడి సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల్ని రప్పా రప్పా కొస్తామంటూ రెచ్చగొట్టి శాంతి భద్రతల సమస్యకు కుట్రలు పన్నారని దుయ్యబట్టారు. మహిళలు ఇళ్లలో నుంచి బయటకు రాకుండా వారి ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి మూడు జిల్లాల్లో తోతాపురి మామిడి ఉత్పత్తి బాగా పెరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 2.5 లక్షల టన్నుల మామిడి ఎక్కువగా వచ్చిందని చెప్పారు. ఉత్పత్తి పెరగడంతో ధర తగ్గి కొనేవాళ్లు లేరని పేర్కొన్నారు. తోతాపూరి మామిడిని పల్ప్ తయారీ కంపెనీలే కొనుగోలు చేస్తాయని వివరించారు. కంపెనీల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో కొనుగోలుకు ముందుకు రాలేదని వివరించారు. అంతకుముందు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రులెవ్వరూ

మిగతా 2లో

# రాజకీయ 'అగ్ని'పథం

### టీడీపీకి తీరని అసంతృప్తి? పాతకాలపు ఆధిపత్య పోరు

### లోకేశ్ ఎదుటే నారాయణపై విమర్శలు భగ్గుమన్న విభేదాలు



నెల్లూరు: నెల్లూరు రాజకీయాల్లో ఆనం రామనారాయణరెడ్డి పేరు ఎప్పుడూ ఒక వివాదాస్పద అంశంగానే ఉంటుంది. పదవులు, ప్రాధాన్యత విషయంలో ఆయన నిరంతర అసంతృప్తిగానే కనిపిస్తుంటారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాపై పూర్తి ఆధిపత్యం చెలాయించిన ఆనం, 2014లో టీడీపీలో చేరిన తర్వాత ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడంతో ఆ పార్టీని వీడారు. ఆ తర్వాత వైసీపీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచినా, జగన్ మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో తిరిగి అసంతృప్తికి గురై వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మొదలుపెట్టారు. తాజాగా, టీడీపీలోకి తిరిగి వచ్చి మంత్రిపదవి పొందినా, తనకు ఇష్టం లేని దేవాదాయ శాఖను కేటాయించడం ఆయనలో కొంత అసంతృప్తిని నింపింది. నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణకు లభిస్తున్న ప్రాధాన్యత, ఆయన జోక్యం ఆనంకు మరింత అసౌకర్యంగా మారింది. జిల్లాలో తన మాట చెల్లుబాటు కావాలని, తనదే ఆధిపత్యం కావాలని ఆయన బలంగా కోరుకుంటారు. లోకేశ్ ఎదుటే నారాయణపై ఆనం విమర్శలు: భగ్గుమన్న విభేదాలు

నెల్లూరులోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు నెల్లూరు టీడీపీలోని అంతర్గత విభేదాలను బట్టబయలు చేశాయి. మున్సిపల్ నిధులతో మరమ్మతులు చేయించినందున ఈ పాఠశాలకు "వీఆర్ మున్సిపల్ హైస్కూల్" అని నామకరణం చేయడాన్ని ఆనం రామనారాయణరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. తమ కుటుంబానికి దశాబ్దాల చరిత్ర ఉన్న విద్యాసంస్థల పేరును ఎలా మారుస్తారంటూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

మిగతా 2లో


### అంబరాన్నంటిన శాకాంబరి

# ఉత్సవాలు

### ఇంద్రకీలాద్రిపై ఘనంగా దేవి ఉత్సవాలు

### 24 టన్నుల కాయగూరలతో అలంకరణ

### దాతల నుంచి 15 టన్నుల కూరగాయలు



2

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily
గురువారం 10-07-2025

## అలజడికి వైఎస్సార్సీపీ ప్లాన్

సంతృప్తికర స్థాయిలో పనిచేయట్లేదన్నారు. ఓ మహిళా ఎమ్మెల్యేని వైఎస్సార్సీపీ నేతలు అంతలా కించపరిస్తే వెంటనే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మంత్రి జరుగుతున్న పరిణామాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఏడాది కాలంలో గణనీయంగా తగ్గించామని ముఖ్యమంత్రి వివరించారు.నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని చంద్రబాబు కొనియడారు. ఈ మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లటంలో విఫలమయ్యారని తెలిపారు. ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్ భేటీలో స్వయంగా చదివి వినిపించారు. మరోవైపు పెట్టుబడులు రాకుండా వైఎస్సార్సీపీ చూస్తుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టవద్దని ఈ మెయిళ్లు పెట్టారని తెలిపారు. ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు చేశారని సీఎం చంద్రబాబు దృష్టికి ఆయన తీసుకెళ్లారు.వైఎస్సార్సీపీనే తమ పార్టీ సానుభూతిపరుడితో ఈ మెయిళ్లు పెట్టించిందని పయ్యావుల ముఖ్యమంత్రికి ఆధారాలు చూపారు. అదేవిధంగా అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని, ఈ మెయిళ్ల అంశాన్ని కూడా తీవ్రంగా పరిగణించాలని మిగతా మంత్రులు సీఎంకు తెలియజేశారు. ఈ క్రమంలో వీటిపై చంద్రబాబు స్పందించారు. ప్రభుత్వ బ్రాండ్ దెబ్బతినేలా వివిధ సంస్థలకు ఈ మెయిళ్లు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణకు ఆదేశిస్తామని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వైఎస్సార్సీపీ అడ్డుకోవడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ కుట్రలపై విచారణ చేయిస్తామని ప్రకటించారు. చేసిన తప్పులను ప్రత్యర్థులపైకి నెట్టేసే కుట్రలను వైఎస్సార్సీపీ అమలు చేస్తుందని విమర్శించారు. నిధులు రాకుండా తెరవెనుక అడ్డుకోవడం వారికి అలవాటుగా మారిందని ఆరోపించారు. పథకాలు ఇవ్వడం లేదంటూ దుష్ప్రచారం చేస్తుందని ఆక్షేపించారు. అదేవిధంగా ఇండోసోల్‌కి భూములు ఇవ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టించింది జగనేనని ఆక్షేపించారు. మరోవైపు ఆయన పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ సొంత మీడియాలో రాయిస్తున్నట్లు మండిపడ్డారు. జగన్ కుట్రల్ని ఎక్కడికక్కడ సమర్థంగా తిప్పికొట్టాలని సీఎం మంత్రులకు సూచించారు.

## రాగల మూడు రోజుల పాటు వర్షాలు -

**అమరావతి:** ఈశాన్య అరేబియా సముద్ర ప్రాంతం నుంచి గంగా పరివాహక పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో అల్పపీడన సంబంధిత ఉపరితల ఆవర్తనం వరకు ద్రోణి విస్తరించింది. దక్షిణ గుజరాత్ ప్రాంతం, ఉత్తర మధ్య మహారాష్ట్ర, విదర్భ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 4.5 నుంచి 7.6 కిలోమీటర్ల మధ్య ద్రోణి విస్తరించి ఉన్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.పశ్చిమ అస్సాం నుంచి తెలంగాణ వరకు గంగా పరివాహక పశ్చిమ బెంగాల్ పరిసర ప్రాంతాలలో ఉన్న అల్పపీడన సంబంధిత ఉపరితల ఆవర్తనం, జార?ండ్, ఒడిశా అంతర్గత ప్రాంతం, దక్షిణ ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల మీదుగా ద్రోణి సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది.ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది.దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని, ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు.

## అంబరాన్నంటిన శాకంబరి దేవి ఉత్సవాలు

విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రిపై శాకంబరి దేవి ఉత్సావాల సంబరం అంబరాన్ని తాకింది. శాకంబరి నమోస్తుతే అంటూ భక్తులు జగన్మాతను స్మరించుకుంటున్నారు. దుర్గమ్మ ప్రధాన ఆలయంతో పాటు ఇతర ఆలయాలను 24 టన్నుల కాయగూరలతో అలంకరించారు. దుర్గగుడి అంతరాలయ ప్రాంగాణాన్ని హరితమయం చేశారు.ప్రత్యేక ఆకర్షణగా: రాజగోప ప్రాంగణంలో కాయగూరలతో శివలింగం, విఘ్నేశ్వరుడు, కుమారస్వామి, దుర్గమ్మ రూపాలను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. శాకంబరీ దేవి ఉత్సవాల రెండో రోజు కూడా అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు కూరగాయలతో చేసిన అమ్మవారి కదంబం ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. మహామండపం ఆరో అంతస్తులో భక్తులు దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పించారు. అక్కడ ఉత్సవమూర్తికి శాకంబరి దేవిగా చేసిన అలంకరణను చూసి తన్మయత్వం పొందుతున్నారు. రేపటివరకు శాకంబరి ఉత్సవాలు జరుగనున్నాయి. గురువారం ఉదయం తొమ్మిదన్నర గంటలకు నిర్వహించే పూర్ణహూతితో శాకంబరి ఉత్సావాలు పరిసమాప్తం కానున్నాయి. భక్తుల రద్దీ దృష్ట్యా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాలయం దర్శనంలో మార్పులు చేశారు. ఇవాళ 24 టన్నుల కాయగూరలతో అమ్మవారికి అలంకరణ చేశారు. నిన్న తొలిరోజు అలంకరణ, ప్రసాదానికి 50 టన్నుల కూరగాయలను వినియోగించారు.

## వ్యవస్థీకృత దోపిడీ ?

పార్టీ ప్రజాప్రతినిధులకు ప్రతిపక్ష నేతలు నిధులు సమకూర్చడం "బాహాటంగానే కనిపిస్తోంది" అని ఈ కథనం వివరిస్తోంది. మీడియా ముందు, వివిధ వేదికల వద్ద రాజకీయంగా విభేదించుకుంటున్నప్పటికీ, వ్యవస్థీకృత దోపిడీ విషయంలో మాత్రం పరస్పరం సహకారం అందించుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఇది తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఏపీలో రోజురోజుకు విస్తృతం అవుతోంది.

ఇసుక, మట్టి మాఫియాల ఆగడాలు: ఉచితం పేరుతో వందల కోట్ల దందా మద్యం దోపిడీతో పాటు, ఇసుక, మట్టి మాఫియాలు కూడా అంతులేకుండా చెలరేగిపోతున్నాయి. నదుల్లో ఇసుకను విచ్చలవిడిగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, పేరుకే ఉచితం అని చెబుతున్నప్పటికీ, ఆ ఉచితం ముసుగులో పెద్ద ఎత్తున ఇసుకను తరలించి వందల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని కథనం వెల్లడిస్తోంది. అదేవిధంగా, మట్టి మాఫియా కూడా చెలరేగిపోతోందని, ఇది గ్రామాలకు కూడా విస్తరించిందని పేర్కొంది. చెరువులతో పాటు కాలువల అభివృద్ధి పేరిట మట్టిని తోడేసి, "తోడేళ్లుగా మారుతున్నారు"

**ప్రభుత్వం మారినా ఆగని దోపిడీ: బాధ్యత ఎవరిది?**

ఈ వ్యవస్థీకృత దోపిడీపై కథనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. నాడు జగన్మోహన్ రెడ్డి అయినా, నేడు చంద్రబాబు అయినా, ఈ అక్రమాలను ప్రోత్సహించడం నేరమే అవుతుందని స్పష్టం చేస్తోంది. ఏపీలో ఈ వ్యవస్థీకృత దోపిడీ ఎవరు అధికారంలో ఉన్నా అనధికారికంగా కొనసాగుతూనే ఉంది అని కథనం ముగిస్తోంది. ఇది ప్రజాధనాన్ని కొల్లగొట్టడమే కాకుండా, వ్యవస్థల పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని కూడా సన్నగిల్లేలా చేస్తోందని పరోక్షంగా సూచిస్తుంది.

## రాజకీయ అగ్నిపథం

ఎదుటే మంత్రి నారాయణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "నారాయణ తన శాఖ నిధులతో ఖర్చు చేస్తే పేరు మారుస్తారా?" అంటూ ప్రశ్నించారు. అంతేకాదు, నారాయణ మున్సిపల్ పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తే మంచిదని హితవు పలికారు. ఆనం వ్యాఖ్యలకు లోకేశ్ సైతం ఆశ్చర్యపోయారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లకు మంత్రి నారాయణ సన్నిహితుడు కావడంతో జిల్లా అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యత ఇస్తుండటం ఆనంకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. తన సొంత జిల్లాలో నారాయణ పెత్తనంపై ఆయనలో బలమైన వ్యతిరేకత ఉన్నట్లు ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

**టీడీపీకి కొత్త తరం ఆవశ్యకత: సీనియర్ల తీరుతో విసిగిపోయిందా?**

ఆనం రామనారాయణరెడ్డి వంటి సీనియర్ నేతల వైఖరి చూస్తుంటే, కొత్త తరం నాయకులను రాజకీయాల్లోకి తీసుకురావాలన్న టీడీపీ అధినాయకత్వం ఆలోచన సరైనదేననిపిస్తుంది. సీనియర్లు తమ ఆధిపత్యం కోరుకోవడం వల్ల పార్టీలో అంతర్గత కలహాలు, ఇబ్బందులు తలెత్తుతాయని టీడీపీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే టీడీపీలో క్రమంగా సీనియర్ నేతలను పక్కన పెడుతున్నారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ అధినాయకత్వం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. ఆయన ఎప్పుడూ ఆధిపత్యం కోసమే ప్రయత్నిస్తుంటారని, అందులో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నెల్లూరు జిల్లాలో సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కాదని ఆనం రామనారాయణరెడ్డికి మంత్రిపదవి ఇచ్చినప్పటికీ ఆయన సంతృప్తి చెందనట్లుగానే కనిపిస్తుంది.మొత్తంగా, ఆనం రామనారాయణరెడ్డి తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఒక "అసంతృప్తి నేత" గానే కొనసాగుతున్నారు. ఆయన ఆధిపత్య పోరు టీడీపీకి తలనొప్పిగా మారడంతో పాటు, నెల్లూరు జిల్లా రాజకీయాల్లో విభేదాలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి.

# ఆ మూడు దేశాల కలయిక భారత భద్రతకు ముప్పు

ఢిల్లీ: చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల కలయిక భారత్ సుస్థిరత, భద్రతకు తీవ్ర సవాళ్లను సృష్టించగలదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని పలు దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అదునుగా చేసుకొని, వాటిపై విదేశీ శక్తులు పట్టును పెంచుకునే ముప్పు ఉందన్నారు. దీనివల్ల కూడా భారత్‌కు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు.'అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో న్యూ దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ సీడీఎస్ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో పాక్ కొనుగోలు చేసిన ఆయుధాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం చైనావేనని ఆయన గుర్తు చేశారు. చైనా ఆయుధ తయారీ కంపెనీలతో పాకిస్థాన్ పెద్దఎత్తున ఒప్పందాలను కుదుర్చుకుందని అనిల్ చౌహాన్ తెలిపారు. ఆయా కంపెనీల ఆయుధ తయారీ యూనిట్లు, నిపుణులు పాక్ గడ్డపై కూడా కార్యకలాపాలు సాగిస్తుండొచ్చని అంచనా వేశారు.అణ్వస్త్ర దేశాలైన భారత్– పాక్‌లు మే 7 – 10 మధ్య తొలిసారిగా నేరుగా సైనిక శక్తులతో తలపడ్డాయన్నారు. నాలుగు రోజుల 'ఆపరేషన్ సిందూర్' వేళ చైనా సరిహద్దుల్లో ఎలాంటి అసాధారణ సైనిక చర్యలూ చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. చైనా– పాక్ మధ్య వ్యూహాత్మక స్నేహం ఉందని,'ఆపరేషన్ సిందూర్' చాలా తక్కువ రోజులే కొనసాగడంతో చైనా వైపు నుంచి స్పందన రాలేదని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.అయినప్పటికీ ఆ రెండు దేశాల స్నేహాన్ని తప్పకుండా భారత్ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్ మెయిలింగ్‌కు భయపడకుండా 'ఆపరేషన్ సిందూర్'ను భారత్ నిర్వహించిందన్నారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య సైనిక ఘర్షణకు ఆపరేషన్ సిందూరే ఏకైక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత్ చేపట్టిన ఈ సైనిక చర్య చాలా ప్రత్యేకమైందని, దాని నుంచి ఆసియా దేశాలతో పాటు యావత్ ప్రపంచం పాఠాలను నేర్చుకోవచ్చన్నారు. 'రాబోయే కాలంలోనూ సంప్రదాయక సైనిక ఘర్షణలే జరిగే అవకాశం ఉంది. అణ్వాయుధాల వినియోగం దాకా పరిస్థితులు తీవ్రతరం కావు. ఇందుకు మూడు ప్రాథమిక కారణాలు ఉన్నాయి. మొదటి కారణం ఏమిటంటే అణ్వాయుధాలను తొలుత ప్రయోగించకూడదనే భారత్ పాలసీ. అందుకే ఏ పరిస్థితుల్లోనైనా పాక్ కూడా భారత్‌తో సాధారణ తరహా (సంప్రదాయక) సైనిక ఘర్షణకే దిగుతుంది. రెండోకారణం ఏమిటంటే ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది"దీనికి ప్రతిగా పాక్ సంప్రదాయక సైనిక ఘర్షణనే మొదలుపెట్టింది. మూడో కారణం ఏమిటంటే భారత్‌తో జరిగే సైనిక ఘర్షణలను ఏ స్థాయికి తీసుకెళ్లాలనేది పాక్ ఇష్టం. పాక్ స్పందించే రేంజ్? కంటే పెద్ద రేంజ్?లోనే భారత్ బలమైన సమాధానం ఇవ్వగలదు. ఈవిషయం పాక్‌కు బాగా తెలుసు. అందుకే అది సంప్రదాయక ఘర్షణకే పరిమితం అవుతుంది' అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. సంప్రదాయక సైనిక ఘర్షణను పతాక స్థాయికి తీసుకెళ్లే సత్తా భారత్‌కు ఉందని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. సైబర్, ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ మార్గాల్లోనూ దాడులు జరిపే సత్తా మన దేశానికి ఉందన్నారు. శత్రువులు ఈ తరహా దాడులు చేసినా ధీటుగా ఎదుర్కోగలమని ఆయన పేర్కొన్నారు.అయితే బాలిస్టిక్, హైపర్ సోనిక్, క్రూయిజ్ రకాల క్షిపణులు, పెద్దసంఖ్యలో డ్రోన్లు, దిశను మార్చుకుంటూ ప్రయాణించే మిస్సైళ్లు, డ్రోన్ల నుంచి పూర్తిస్థాయి రక్షణను కల్పించే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఇంకా ప్రపంచంలో ఎక్కడా అందుబాటులోకి రాలేదన్నారు. రాబోయే కాలంలో ఈ తరహా సవాళ్లను ఎదుర్కొనేలా భారత్ సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. ఏ క్షణమైనా శత్రుదేశాల దాడులను తిప్పికొట్టగల సైనిక సంసిద్ధత, 365 రోజుల్లో 24/7 అలర్ట్‌గా ఉండే వైఖరి అవసరమన్నారు.

# ఈసీకి కూడా చట్టం వర్తిస్తుంది: రాహుల్ గాంధీ

బీహార్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే బిహార్‌లోనూ పునరావృతం చేయాలని కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం చూస్తుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 2024లో మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. అలాగే ఈ ఏడాది చివరల్లో జరగనున్న బిహార్?ఎన్నికల్లోనూ అధికార పార్టీ తమకు అనుకూలమైన ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టిన 'బిహార్ బంద్'లో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జరిగినట్టు బిహార్‌లోనూ చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కానీ, మేం అలాంటి ప్రయత్నాన్ని జరగనివ్వం. ఎన్నికల కమిషన్ రాజ్యాంగాన్ని కాపాడాలి. కానీ, బీజేపీ ఆదేశాల మేరకే ఈసీ పని చేస్తోంది. ఈ ఎన్నికల కమిషనర్లను కూడా బీజేపీనే నియమించింది. ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమీక్ష అనే ఈ ప్రక్రియ ఎన్నికల్లో రిగ్గింగ్ చేసేందుకు చేసే ప్రయత్నం. ప్రజల ఓటును, ముఖ్యంగా యువత హక్కును దొంగిలించడానికి చేసే ప్రయత్నాన్ని మేం అనుమతించము' అని రాహుల్ గాంధీ అన్నారు.అలాగే ఎన్నికల కమిషన్‌పై కూడా రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఎన్నికల కమిషన్ పని భారతీయ జనతా పార్టీ కోసం పనిచేయడం కాదన్నారు. దేశ రాజ్యాంగాన్ని రక్షించడం ఎన్నికల సంఘం పని అన్నారు. ఆ విధులను సరిగా చేయడం లేదని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల కమిషన్ ఏం చేసినా తర్వాత ఎదురయ్యే పర్యావసానాలకు చట్టం వారికి కూడా వర్తిస్తుందన్నారు. అప్పుడు ఎవరు ఎంత పెద్ద పదవిలో ఉన్నా చట్టం విడిచిపెట్టదని ఆయన ధ్వజమెత్తారు. తాము మహారాష్ట్ర నమూనాను అర్థం చేసుకున్నామని, ఇప్పుడు కొత్తగా బిహార్ నమూనాను తీసుకొచ్చారని చెప్పారు. ఎస్ఐఆర్ అనేది పేదల ఓట్లను లాక్కోవడానికి ఒక మార్గమన్నారు.

# నిజాలు దాగవు..

హైదరాబాద్: మసి పూసి మారేడు కాయ చేస్తే నిజాలు దాగవని.. మేడిగడ్డను పడావు పెట్టి నీళ్లను కిందకు వదిలి రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు అయ్యిందని.. మేడిగడ్డను రిపేర్ చేయాలని ఎన్డీఎస్ఏ చెప్పినా, ఎల్అండ్‌టీ రిపేర్ చేయడానికి సిద్ధపడినా ఎందుకు మరమ్మతులు చేయడం లేదన్నారు. అప్పుడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పడావు పెట్టారని.. ఇప్పుడు మేడిగడ్డను పండబెడుతున్నరని మండిపడ్డారు. రైతు ప్రయోజనాల కంటే మీకు రాజకీయ ప్రయోజనాలే ఎక్కువా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాల కంటే ఆంధ్రాకు నీళ్లు తరలించడంపైనే దృష్టి పెట్టారని.. మేడిగడ్డ బ్యారేజీ మీది నుంచి వాహనాలు అనుమతించాలని ఎన్డీఎస్ఏ నీకు చెప్పిందా? అని నిలదీశారు. కూలిందని చెప్పుకుంటూనే ఎందుకు రాకపోకలు అనుమతిస్తున్నారని.. ఏ నిపుణుల కమిటీ చెప్పింది రేవంత్ రెడ్డి? అసెంబ్లీకి నిపుణులను పిలవడం కాదు, నీ జూబ్లీ హిల్స్ ప్యాలెస్ కు నిపుణులను పిలుచుకొని ముందు ముందు.. తర్వాత సుద్దులు చెబుదువు గాని అంటూ చురకలంటించారు. జూరాల జలాశయం నికర నిల్వ సామర్థ్యం 7 టీఎంసీలు మాత్రమేనన్నారు. ఇప్పటికే బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఉమ్మడి మహబూబ్ నగర్‌లోని తదితర పట్టణాల తాగు నీటి అవసరాలు ఉన్నాయన్నారు. అదనంగా రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోసే పాలమూరు ప్రాజెక్టు భారం మోపడం సాధ్యమవుతుందా? పాలమూరు బిడ్డను అని చెప్పుకునే నీకు ఆ మాత్రం తెల్వదా రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. కృష్ణా జలాల్లో 299:512 వాటాకు రాష్ట్రం ఏర్పడక ముందే ఒప్పుకొని మరణ శాసనం రాసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆనాటి కాంగ్రెస్ చేసిన తప్పుకు తెలంగాణ ఇప్పటికీ శిక్ష అనుభవిస్తున్నదని.. సెక్షన్ 3 సాధించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. ట్రిబ్యునల్ ముందు 573 టీఎంసీలకు అఫిడవిట్ ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమని.. అబద్ధాలను అందంగా చెప్పే రేవంత్ రెడ్డి.. ఎవర్ని కొరడా దెబ్బలు కొట్టాలె? ద్రోహం చేసింది ఎవరు.. కొరడా దెబ్బలు తినాల్సింది ఎవరు? అని నిలదీశారు. 50 ఏండ్లు తెలంగాణ నీటి హక్కులను కాలరాసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలె.. గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను ఆంధ్రాకు అప్పజెప్పిన కాంగ్రెస్ నాయకులను కొరడా దెబ్బలు కొట్టాలె అన్నారు.

# శాంతి భద్రతలకు జగన్ విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారు

## పక్కా ప్రణాళికతో జగన్ యాత్రలు చేస్తున్నారు మంత్రి అచ్చెన్నాయుడు

## - ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకని ప్రశ్న

## - పథకం ప్రకారమే రోడ్ల పై మామిడి పండ్లు పోశారని విమర్శ

## - పోలీసుల పట్ల భాద్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు



**అమరావతి జులై 09:**
వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనల పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా ఎద్దేవా చేశారు. పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు, ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్ల పై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని అని మండి పడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. తోతాపురి మామిడి రైతుల సమస్య పై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ.8 కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ప్రకాశం జిల్లా వైసీపీ నేతలు సైతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేసారని తెలిపారు. 2014-2019 హయాంలో మామిడి రైతులకు 2.50 రూ సబ్సిడీని అందచేసామని, ఈ ఏడాది కూడా ప్రభుత్వం అంతే ఇస్తారని భావించారని కానీ అనూహ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేజీకి 4 రూపాయలు రైతులకు ప్రభుత్వంచే అందచేయాలని నిర్ణయించడం పట్ల రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. జగన్ రెడ్డి ఆత్మ-పరమాత్మ అయినటువంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పల్ప్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఆయన 12 చొప్పున మామిడి పంట కొనే దమ్ము ధైర్యం ఉందా, లేక జగన్ రెడ్డి ఆయన చేత కొనిపించగలడా అని ప్రశ్నించారు. పక్కా ప్లాన్ తో మామిడి ట్రాక్టర్లను తెచ్చారు. చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రటరీ ప్రకాశ్ రెడ్డి అనే వ్యక్తికి 25 ఎకరాల మ్యాంగో తోట ఉందని, ఆ పంటను 12 రూపాయల చొప్పున అమ్ముకున్నాడని, ఆయన పథకం ప్రకారమే తింబోజిపాలెం గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన 5 ట్రాక్టర్ బండ్లను ఎప్పుడైతే జగన్ మోహన రెడ్డి సర్వీస్ రోడ్ వైపు ఉన్న మామిడి తోట ముందుకు వచ్చిందో ప్రకాశ్ రెడ్డికి చెందిన తోటలో నుండి 5 ట్రాక్టర్స్ ను రోడ్ మీద పారబోసి విచక్షణారహితంగా పంటను తొక్కుకుంటూ వెళ్లారని తెలిపారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి మామిడి పంటను రోడ్ పై పోసి, తొక్కుకుంటూ వెళ్తూ కనీస బాధ్యత లేకుండా చూస్తూ రాక్షస ఆనందం పొందటం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. పోలీసుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించారు. జగన్ రెడ్డి పర్యటనకు సంబంధించి ఆంక్షలు విధించిన పోలీసుల పట్ల వైసీపీ నేతలు, కార్యకర్తలు దురుసుగా వ్యవహరించడం చాలా బాధాకరమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ముకుమ్మడిగా వస్తున్న వైసీపీ అభిమానులను అదుపు చేస్తున్న డిఎస్పీ స్థాయి అధికారి చేయిని రప్పా, రప్పా నరకండి అంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలను ఆదేశించడం దేనికి సంకేతం అని అన్నారు. జగన్ పర్యటనలో అవాంఛనీయ ఘటనలు జరుగుతాయన్న ముందు చూపుతోనే డ్రోన్ కెమెరాలను ఉపయోగించామని, అందులో భాగంగానే ట్రాక్టర్ల ఉదంతం బయట పడిందన్నారు. వైసీపీ కార్యకర్త ర్యాలీలో వెళ్తుంటే కిందపడిపోయి తలకు గాయాలయ్యాయని, పోలీసులు లాఠీ ఛార్జ్ చేసారంటూ అవాస్తవాలు ప్రచారం చేయడం సమంజసం కాదని అన్నారు.

# కొల్లేరు ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయలు దోచిన అబ్బయ్య చౌదరి




**ఏలూరు పెన్ సత్తా జులై 09:**
కొల్లేరు ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయలు ఎగ్గొట్టి, అక్రమాలకి పాల్పడిన కొఠారు. అబ్బయ్య చౌదరి సహా అతని గ్యాంగ్ ను జైలుకు పంపి తీరుతాం, సాంబార్ అన్నం తినిపిస్తాం, ఇది జరిగి తీరుతుంది ఎమ్మెల్యే చింతమనేని. బుధవారం ఏలూరురూరల్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడడుతూ మేము కొల్లేరు అంశంలో ఏ తప్పు చేయలేదు అంటావా అబ్బాయి చౌదరి, మీడియా వేదికగా, కొల్లేరు పెద్దల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. నీలో నిజాయితీ ఉంటే బహిరంగ చర్చకు సిద్ధం అవ్వు, వైసిపి ఇంచార్జీ కొఠారూ అబ్బయ్య చౌదరికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బహిరంగ సవాల్. కొల్లేరు అంశంలో మీరు కోట్ల రూపాయలు దోపిడి చేసింది నిజం కాదా?, నీ తండ్రి కోటారు. రామచంద్ర రావుతో, పర్వతనేని బాబ్జీ ద్వారా, రంగ రాజు ద్వారా రాయబారాలు జరిపింది నిజం కాదా అన్నారు. నీ తండ్రి రూ.5 కోట్ల రూపాయలు చెల్లిస్తాం, తప్పు అయింది, వదిలేయండి ఇక అని మాట్లాడింది నిజం కాదా? అన్నారు. పెద్ద మనుషుల ముందు తప్పు అయింది, క్షమించాలి అంటూ నీ తండ్రి రామచంద్ర రావు లెంపలు వేసుకుని క్షమాపణ అడిగింది నిజం కాదా? అన్నారు. నీ అబద్ధాలతో జనాన్ని ఇంకా మోసం చేయలేవు అబ్బయ్య అంటూ కొఠారు అబ్బయ్య చౌదరికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూటి ప్రశ్నలు వేశారు. ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద తమకు న్యాయం చేయాలంటూ ఉదయం నుంచి ధర్నా చేస్తున్న వేలాది మంది కొల్లేరు మహిళలకు సంఘీభావంగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

13 నెలలుగా నియోజకవర్గాన్ని వదిలి, మీ వైసిపి నాయకుల బాగోగులు వదిలి వెళ్ళిపోయి, ఇప్పుడు వచ్చి మళ్లి నేను రాజకీయాల్లో ఉన్న అని చెప్పుకోవటానికి కూటమి ప్రభుత్వం మీద, నాయకుల మీద మాట్లాడుతూ ఉన్నారు, ఇది మంచి పద్ధతి కాదు అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హెచ్చరించారు. మీ ప్రాణానికి ప్రాణ భయం ఉందని, లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు, మీ ప్రాణము ఎవరికి అవసరం, ఎందుకు మీకు అంత భయం, ఏ తప్పు చేశారు కాబట్టి అంతగా భయపడుతున్నారన్నారు. మీరు ఎవరినైనా హత్య చేసి ఉంటే, అవతలి వాళ్ళు మిమ్మల్ని చంపాలని చూస్తారు, కానీ నువ్వు ఒక పిక్ పాకెట్ స్థాయి వ్యక్తివి, జేబుదొంగ స్థాయి వ్యక్తులకి ఎవరూ కూడా ప్రాణహాని తలపెట్టాలని అనుకోరు, మరి ఎందుకు మీకు అంత భయం? అంటూ కొఠారూ అబ్బయ్య చౌదరిని చింతమనేని ప్రభాకర్. మీకు కొల్లేర అంశంతో ఏ సంబంధం లేనప్పుడు పర్వతనేని బాబ్జి దగ్గరకు, రంగరాజు దగ్గరకు మధ్యవర్తిత్వం చేయమని ఎందుకు వెళ్లి అడిగారన్నారు. 624 ఎకరాలు కొల్లేరు లో అక్రమంగా ఆక్రమించి చెరువులు తవ్వి కోట్లాది రూపాయల అక్రమ సాగును చేసిన విషయం వాస్తవం కాదా, ఏ ఏ గ్రామాల్లో ఎన్ని వందల ఎకరాల తోవ్వారో లెక్కలతో సహా బయట పెడుతున్నాను ఇది వాస్తవం కాదు అని చెప్పగలరా అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్ననాళ్లు ఇష్టారాజ్యంగా పరిపాలన చేసి, ప్రజల పై దౌర్జన్యాలు చేస్తూ, ప్రశ్నించిన నాయకులను అక్రమంగా కట్టడి చేస్తూ, హౌస్ అరెస్టులు చేస్తూ, మహిళల మీద సైతం తప్పుడు కేసులు బనాయించి, ప్రజా నాయకుల పై రౌడీ షీట్లు ఓపెన్ చేసి తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టిన మీకు, నియోజకవర్గంలో శాంతిభద్రతల గురించి మాట్లాడే కానీ కనీస అర్హత కూడా లేదని తెలియజేస్తున్నాను.

కొల్లేరు ప్రజలను మోసం చేసి అలాగే దెందులూరు నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని కోట్లాది రూపాయలు దోపిడీ చేసిన ప్రతి ఒక్కరిని కూడా జైలుకు పంపిస్తాం, సాంబార్ అన్నం తినిపిస్తామని, ప్రతి ఒక్క రూపాయి ప్రజా ధనాన్ని తిరిగి రికవరీ చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అంటూ చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు.

# ప్రమాదాలకు నిలయంగా గుడిహత్నూర్ జాతీయ రహదారి

అదిలాబాద్, జూలై 9, ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. అతివేగం.. నిబంధనలు పాటించకపోవడం.. తదితర కారణలేమైనా తరచూ గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి 44తో పాటు ఇతర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో రహదారులు నెత్తురోడుతుండగా, విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. బాధిత కుటుంబాల్లో విషాదం నింపుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే పోలీసు, రవాణా శాఖాధికారులు హడావుడి చేసి మళ్లీ మరిచిపోతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ రహదారి కొన్ని ప్రాంతాల్లో ఏటవాలుగా ఉండటం, లారీలు అతివేగంగా రావడం, న్యూట్రల్ చేయడంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే లారీలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుండడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటిని జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించినప్పటికీ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. జిల్లాలోని భోరజ్ చెక్ పోస్టు, గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి, సీతాగోంది, డోంగర్ గావ్, నేరడిగొండ, తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా గుడిహత్నూర్ మండలకేంద్రంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇదే విషయంలో జాతీయ రహదారి గుండా ఉండే ప్రాంతాలు కుప్టి, బోథ్ ఎక్స్ రోడ్, ఉట్నూర్ ఎక్స్ రోడ్ ప్రాంతాలు సైతం ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్నాయి. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయం తమ పరిధిలోకి రాదని చెబుతుండటం, ఆర్.అండ్.బి. శాఖ వారే పర్యవేక్షిస్తున్నారని పేర్కొనడం.. ఆర్.అండ్.బీ శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. అయితే జిల్లాలోని జాతీయ రహదారి 44 నేరడిగొండ నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు ఫోర్ లేన్ హైవేపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో మితిమీరిన వేగంతో నడపడంతో చిన్న వాహనాలను ఢీకొడుతున్నాయి. ఎన్.హేచ్.ఎ.ఐ అధికారులు బ్లాక్ స్పాట్లు గుర్తించినా సరిచేయడం లేదు. సర్వీసు రోడ్లు, అక్కడక్కడా అండర్ పాస్ లు వంటివి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. లారీ, ఐచర్, తదితర భారీ వాహనాల డ్రైవర్లు గుడిహత్నూర్ ధాబా నుండి సీతాగొంది వరకు న్యూట్రల్ చేసి తీసుకెళ్లడంతో స్పీడ్ అదుపు చేయలేక ఇటీవలే ఎన్నో వాహనాలు అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీకొని ప్రమాదాలు జరిగాయి. అసలు చాలామంది వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు నిబంధనలు పాటించడం లేదు. దీంతోనే తరచూ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గుడిహత్నూర్ బస్టాండు సమీపంలో రోడ్డుపైనే వాహనాలు నిలపడడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్లో వాహనాలను తీసుకెళ్లడం, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోలు, జీపులు, కార్లలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, తదితర కారణాలతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు భద్రత చర్యలు చేపట్టకపోవడంతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. రవాణా శాఖాధికారులు తనిఖీలు నామమాత్రంగా చేపట్టడంతోనే వాహనదారులు నిబంధనలను పాటించడం లేదనే ప్రచారం కోనసాగుతోంది. దీంతోనే అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మృత్యువాత పడ్డారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. గత 2022లో 234 ప్రమాదాలు జరగగా 137 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 లో 286 ప్రమాదాలు జరగగా 126 మంది ప్రాణాలు కోల్పోయారు. 2024లో 349 ప్రమాదాలు జరగగా 136 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 2025 లో గత జూన్ నెల వరకు 137 ప్రమాదాలు జరగగా 51 మంది మరణించారు. 137 మంది క్షతగాత్రులయ్యారు. దీనిపై పోలీసులు జిల్లాలో 20 బ్లాక్ స్పాట్ లను గుర్తించారు. నేరడిగొండ మండలంలోని దూద్ గండి నుంచి బంధం ఎక్స్ రోడ్ వరకు, లఖంపూర్, రోల్ మామడ, నేరడిగొండ, ఇచ్చోడ మండలంలో రన్ని జిన్నింగ్ మిల్లు ప్రాంతంలో, ఆదిలాబాద్ వైపు వెళ్లే బైపాస్ వద్ద, గుడిహత్నూర్ మండలంలో మన్నూర్, మేకలగండి, ఈద్గా వద్ద, వాగాపూర్ ఎక్స్ రోడ్, సీతాగోంది, మావల మండలంలో దేవాపూర్ చెక్ పోస్టు, మావల బైపాస్, జైనథ్ మండలంలోని పూసాయి వద్ద జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించగా, ఇంద్రవెల్లిలోని ధనోర(బి), సమ్మక్క ఎక్స్ రోడ్, ఏమైకుంట, ఉట్నూర్ లోని పులిమడుగు, పెర్కగూడ, శ్యాంపూర్ లను గుర్తించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో జిల్లా పోలీసులు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. గుడిహత్నూర్ జాతీయ రహదారి విషయంలో ప్రయాణికులు మాత్రం డోంగర్గావ్ సమీపంలోని సర్వీస్ రోడ్డుపనులు త్వరగా పూర్తి చేయాలని రోడ్డుపై ఉన్న బారీ కేడ్ల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, జాతీయ రహదారి సంబంధిత శాఖ అధికారులు త్వరగా సర్వీసు రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నారు. గుడిహత్నూర్ లో సర్వీసు రోడ్డు నిర్మాణానికి రెండేళ్ల క్రితం రూ.24 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు చేపట్టిన గుత్తేదారు ఏళ్లుగా పూర్తి చేయకపోవడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారిందిగుడిహత్నూర్ నుంచి ప్రభత్వ జూనియర్ కళాశాల వరకు దాదాపుగా 500 మీటర్ల జాతీయ రహదారి మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి రెండు వైపులా ఒకే వరుసలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో వేగంగా వచ్చే వాహనాలతో పాటు చిన్నపాటి వాహనాల దారులు భయాందోళనకు గురవుతున్నారు. గుడిహత్నూర్ మండలం పరిధిలో 15 కిలో మీటర్ల మేర తరచూ ప్రమాదాలు జరుగుతాయి. ఆరు నెలల్లో 12 పమాదాలు జరగ్గా నలుగురు మృతి చెందారు.

# రాష్ట్రాలు దాటిన నకిలీ మద్యం కేసు

## – సిఐడికి అప్పగించాలని తెలుగుదేశం నాయకుల డిమాండ్





**పరవాడ పెన్ సత్తా జులై 09**

పరవాడలో సంచలనం సృష్టించిన కల్తీ మద్యం కేసులో ఇతర రాష్ట్రాల వ్యక్తులు ప్రమేయం ఉన్నట్టు, అనకాపల్లి ఎక్సైజ్ ఎస్పి వి సుదీర్ తెలిపారు. పరవాడకు చెందిన వర్రి చంద్రశేఖర్ ప్రజా ఫిర్యాదుల వేదికలో ఇచ్చిన ఫిర్యాదుకు సమాధానంగా ఎస్పీ ఈ విషయాన్ని తెలిపారు. నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన వెంకటేశ్వర రావు నకిలీ మద్యం తయారీలో ఇతర రాష్ట్రాల వ్యక్తులు తమకు సహకరించినట్లు దర్యాప్తులో తెలిపినట్లు ఎస్పీ వెల్లడించారు. పరవాడ నకిలీ మద్యం కేసు ఇతర రాష్ట్రాలకు లింకులు ఉండడంతో, ఈ కేసును సిఐడికి అప్పగించాలన్న డిమాండ్ కు బలం చేకూరుతుంది. పరవాడలో రాజకీయ ప్రముఖులకు ఈ కేసుకు సంబంధించి వ్యాపార లావాదేవీలు ఉన్నట్టు ప్రజలు అనుమానిస్తున్న నేపథ్యంలో ఎస్పీ ఇచ్చిన సమాధానం పరవాడ కేసుకు ఇతర రాష్ట్రాలతో ఉన్న లింకును బహిర్గతం చేసింది. అయితే పరవాడ కల్తీ ప్రసాదంకు ఆయనతో ఆరేళ్లగా వ్యాపారాలు లావాదేవీలు నడిపిన రాజకీయ సైనికులకు సంబంధం లేదని తేల్చి పారేసే ప్రయత్నం ఎస్పీ చేశారు. అంతకుమించి కేసు దర్యాప్తులో ఉన్నందున విషయాలు వెల్లడిస్తే నేరస్తులు తప్పించుకునే ప్రమాదం ఉన్నందున విషయాలు వెల్లడించలేమని చెప్పారు. అనకాపల్లి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్పీ ఇచ్చిన సమాధానం ప్రకారం వేలాది నకిలీ మద్యం నింపేందుకు సిద్ధం చేసిన 180 ఎంఎల్ బాటిల్స్ మండలం లోని నాయుడుపాలెం శివారు ప్రాంతాల్లో కుప్పలు తెప్పలుగా దర్శనమిచ్చాయి. కేవలం 50 లీటర్ల రెక్టి ఫైడ్ స్పిరిట్ కోసం వేలాది క్వార్టర్ బాటిల్స్ ఎందుకు దిగుమతి చేసుకున్నారా అన్న విషయాన్ని ఎస్పీ దర్యాప్తులో తేలక పోవడం అనేక అనుమానాలను రేకెత్తిస్తుంది. విస్కీ ఫుల్ బాటిల్ లో కేవలం 42 శాతం ఆల్కహాల్ ఉంటుంది. కానీ కేసు దర్యాప్తు చేస్తున్న యలమంచిలి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వాధీనం చేసుకున్నట్టు చెబుతున్న రెక్టి ఫైడ్ స్పిరిట్ 99 శాతం ఆల్కహాల్ ను కలిగి ఉంటుంది. ఈథైల్ ఆల్కహాల్ గ్రూపుకు చెందిన ఆల్కహాల్ మాత్రమే త్రాగేందుకు వినియోగిస్తారు. ఇక మీథైల్ ఆల్కహాల్ పరిశ్రమంలో వినియోగిస్తారు. నకిలీ మద్యం తయారీకి వినియోగించే రెక్టిఫైడ్ స్పిరిట్ కన్జ్యూమబుల్ నాన్ కన్జ్యూమబుల్ అన్న విషయం బహిర్గతం చేయలేదు. పరవాడ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో నకిలీ మద్యం తయారీని పరిశ్రమగా ఒక ఇంట్లో నిర్వహిస్తే పోలీసులకు కనీసం వాసన తగలలేదంటే స్టేషన్ లో స్పెషల్ బ్రాంచ్ ఎంతగా విఫలమైందో అర్థం చేసుకోవచ్చు. నకిలీ మద్యం కేసు బహిర్గతం అయిన వెంటనే లా అండ్ ఆర్డర్ పోలీసులు మద్యం షాపుల సేల్స్ మేన్ లకు గట్టి హెచ్చరికలే జారీ చేశారు. అయితే యాసరుపు పైడం నాయుడు అనే వ్యక్తిని అదుపు లోకి తీసుకున్న పోలీసులు తరువాత విడిచిపెట్టడం ఇక్కడ కూడా అనుమానాలకు తావిస్తోంది. పరవాడలో జరిగిన నకిలీ మద్యం కేసు పూర్వాపరాల పై పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరవాడలో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లు రాత్రి ప్రకటించి ఉదయానికి ఆ ప్రకటనను వెనక్కి తీసుకున్నారు. ఎమ్మెల్యే పై పరవాడ జన సైనికులు ఒత్తిడే దీనికి కారణంగా చెబుతున్నారు. నకిలీ మద్యం కేసులో విచారణకు తెలుగుదేశం నాయకులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. నకిలీ మద్యం కేసులో అనేక అనుమానాలు ఉన్నందున సిఐడి కి కేసును అప్పగించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నారు. పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి త్వరలో పరవాడలో నకిలీ మద్యం తయారీ కేసును సిఐడికి అప్పగించాలన్న డిమాండ్ తో విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. పరవాడ కల్తీ మద్యం కేసులో సిఐడి దర్యాప్తు చేపడితే గడచిన ఆరు సంవత్సరాలుగా నకిలీ మద్యం తయారుచేసి, ప్రజారోగ్యాన్ని దెబ్బతీసి ప్రాణాలు తీసి కోట్లు కూడగట్టిన వారి ఆస్తులు ప్రజాపరం అయ్యే అవకాశం ఉందంటున్నారు. మరి ఈ కేసును అధికారులు ఏ మూలకు చేరుస్తారో వేచి చూడాలి.





# లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సమ్మె

### కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. లోకనాథం




**లంకెలపాలెం పెన్ సత్తా జులై 09:**

లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక సమ్మె కేంద్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరికని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే లోకనాథం అన్నారు. లంకెలపాలెం జంక్షన్ లో సమ్మెలో భాగంగా బుధవారం లంకెలపాలెం, పరవాడ రోడ్ లో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే లోకనాథం మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. ఫార్మా పర్సనల్ లో భద్రతా ప్రమాణాల అమలు చేయాలని, ముఠా కార్మికుల సమగ్ర చట్టం చేయాలని, మోటార్ కార్మికుల నూతన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి మోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, దొంగ చాటుగా నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి, వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అసంఘటిత రంగ కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో భద్రత ఆడిట్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, బోద్దపు శ్రీనివాసరావు, కే పోతి నాయుడు, రొంగలి అప్పారావు, సన్యాసిరావు, కే వెంకట్రావు, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి స్పెషల్ కోర్టుకు హాజరయిన డాక్టర్ కె. లక్ష్మణ్

**హైదరాబాద్ జూలై 9**

;పార్లమెంట్ ఎన్నికల సమయంలో ముషీరాబాద్ లోనే దోమలగూడ పోలీస్ స్టేషన్ మరియు సూర్యాపేట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదులో భాగంగా బుదవారం బిజెపి ఎంపి డాక్టర్ కె. లక్ష్మణ్ నాంపల్లి స్పెషల్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభంజనాన్ని ఎదుర్కోలేక, అప్పటి ఃఖీూ ప్రభుత్వం మరియు నాయకులు రాచరిక విధానంలో తప్పుడు కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. ఈ వేధింపుల నేపథ్యంలో, వేలాది మంది భాజపా కార్యకర్తలు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా అనుసరిస్తోంది. మేము నమ్మిన సిద్ధాంతాల కోసం, దేశం కోసం పనిచేస్తున్న నిబద్ధత గల కార్యకర్తలం. న్యాయస్థానాల పట్ల, ధర్మం పట్ల మాకు సంపూర్ణ నమ్మకం ఉంది. ఃఖీూ, కాంగ్రెస్ పార్టీల కక్ష సాధింపు చర్యలకు లొంగకుండా, మేము దేశం కోసం పని చేస్తూనే ఉంటాం," అని పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు



**అనకాపల్లి పెన్ సత్తా జులై 09:**

దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవుని గుమ్మం అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు నాలుగవ రోజు బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అన్నమయ్య అమృత వర్షిని సభ్యులచే కోలాటం భక్తి సంకీర్తనలు భక్తుడు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో బి మురళీ కృష్ణ, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్, ధర్మకర్తలు గోలి మురళి, సిహెచ్ నూకరాజు వేదుల సూర్య ప్రభ, కొణతాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి గ్లోబల్ విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం

**పరవాడ పెన్ సత్తా జులై 09:**





సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో విద్యార్థులు, తోటి విద్యార్థులను ప్రజాస్వామ్యయుతంగా ఈ విద్యా సంవత్సరపు విద్యార్థి సంఘం సభ్యులను ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన ఈ ఎన్నికలో స్కూల్ హేడ్ బాయ్ గా ఆర్యన్ ను, హెడ్ గర్ల్ గా పవిత్ర ను, హౌస్ కెప్టెన్లు గా చరిస్మా, పూజిత, లోహిత, జ్ఞాపిక లను ఎన్నుకున్నారు.సహాయకులుగా కరణ్ అగర్వాల్, శ్రీష్టిపర్మార్, ధైర్య పటేల్ లను ఎన్నుకున్నారు. వీరు తోటి విద్యార్థుల సమక్షంలో ప్రమాణ స్వీకరోత్సవం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి వీరిచే ప్రమాణస్వీకారం చేయించారు. పాఠశాల డైరెక్టర్ పి. ఉదయ నాగశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు వారి జీవితంలోబాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి, వారిలో నాయకత్వ లక్షణాలు పెరగడానికి విద్యా సంస్థలే పునాది వేస్తాయని, విద్యార్థులు విద్యార్థులు స్వచ్ఛంద సేవ చేయడం అలవాటుగా చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమను అద్భుతంగానిర్వహించిన ఉపాధ్యాయులుసోనశాంతి, రవి ప్రసాద్ లను పాఠశాల సీ ఈ వో కె.నిశాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అద్భుత, శాంత, విరమ్, కరుణ హౌస్ ల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎద ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ-

**సంగారెడ్డి జూలై 9**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి అందజేశారు. పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను నిరుపేదలకు అందజేస్తూ పేద ప్రజల సొంత ఇంటి ఇందిరమ్మ ఇండ్ల కలను నెరవేర్చడం తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజానీకానికి ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాయ మాటలు చెప్పి కుండలు పెట్టి బిందెలు మాయం చేసే బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడంలో వెనుకడుగు వేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులకు అడ్డుపడే ఘనత చింతా ప్రభాకర్ దేనని కొనియాడారు. ఇక ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో మొసలి కన్నీరు కార్చే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.. ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించాలని తెలియజేశారు.

# గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ


**నక్కపల్లి పెన్ సత్తా, జులై 09 :**
ఈ రోజు నక్కపల్లి మండలం, వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని స్వాధీనం చేసుకున్న నక్కపల్లి పోలీసులు. బుధవారం ఉదయం నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె.కుమార స్వామి, ఎస్సై కె.సన్నీబాబు కి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బందితో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలలో ఏపీ 31టీసీ 7966 నెంబరు గల బోలెరో వాహనం, రెండు మోటార్ సైకిల్స్ తో పాటు 840 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, నలుగురు ముద్దాయిలను అదుపు లోకి తీసుకోవడం అయినది. చింతపల్లి మండలం మామిడి పాలెం గ్రామానికి చెందిన సుక్రీ అర్జున్ అను వ్యక్తి తన స్నేహితుడైన కొదమ నాగరాజు, పాంగీ అర్జునరావు, వంతల సురేష్ సురేష్, అను వ్యక్తులతో ఒరిస్సా లోని జనబ ప్రాంతం లో గంజాయిని కొనిపించి అక్కడ ఉయ్యాల బ్రిడ్జ్ వద్ద ఏపీ 31టీసీ 7966 నెంబరు గల బోలెరో వాహనంలో మొత్తం 840 కేజి ల గంజాయిని, 20 బస్తాలతో లోడ్ చేయించి ధారకొండ, చింతపల్లి మీదగా డౌనూరు తీసుకువచ్చి, డౌనూరు చెక్ పోస్ట్ కు ముందు పోలీస్ వారికి దొరక కుండా మనుషులతో తోటలలో ఉన్న కాలిబాట ద్వారా మోయించి, మరలా డౌనూరు చెక్ పోస్ట్ దాటిన తరవాత మరలా బోలెరో లో లోడ్ చేయించి, నర్సీపట్నం, తాళ్ళపాలెం మీదగా కర్ణాటక కు తీసుకు వెళ్తుండగా నక్కపల్లి మండలం, వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద సదరు గంజాయిని, నలుగురు నిందితులను, పట్టుకోవడం జరిగినది. పై కేసులో దర్యాప్తు జరుగుతుంది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర నిందితులను కూడా పట్టుకోవడానికి ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడమైనది. అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఈ సందర్భంగా పోలీసు బృందాన్ని అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను అందజేశారు. ఇటీవలి కాలంలో ఇది అత్యధిక స్వాధీనలలో ఒకటిగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, నక్కపల్లి సీఐ కె.కుమార స్వామి, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు, ఇతర అధికారులు, నక్కపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# అక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలి

## మున్సిపల్ కమిషనర్

**లేని పక్షంలో మున్సిపాలిటీ స్వయంగా తొలగిస్తారు.**
**రోడ్ల పైకి వచ్చి వ్యతిరేకించే వారి పై తీవ్ర చర్యలు తీసుకుంటాం.**
**జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా పెడతాం.**
**మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు హెచ్చరిక.**



**చిలకలూరిపేట పెన్ సత్తా జులై 09:**
పట్టణంలో అక్రమణలకు గురైన రోడ్లు, ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరుతున్నాయి అని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మీడియాకు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట సర్కిల్ నుంచి నరసరావుపేటకు వెళ్లే దారిలో, టిడ్కో, పసుమరు ప్రాంతాలలో ఇళ్లు కేటాయించినప్పటికీ, ప్రజలు గుడిసెలు వేసుకుని రోడ్ల పైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. అడ్డ రోడ్డు సెంటర్లోనే కోటప్పకొండ రోడ్డులో షాపులు, కేబీ రోడ్డు, నరసరావుపేట సర్కిల్ నుంచి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వైపు వెళ్లే రోడ్లలో కూడా ఆక్రమణలు అధికంగా ఉన్నాయని, దీని వల్ల ట్రాఫిక్ కి అంతరాయాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనేకసార్లు ఆక్రమణలు తొలగించినప్పటికీ, వ్యాపారస్తులు తిరిగి రోడ్ల పైకి వచ్చి ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నారని శ్రీహరి బాబు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ అధికారులు త్వరలో రోడ్ల పై మార్కింగ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మార్కింగ్ దాటి రోడ్ల పైకి వచ్చే వారి పై తీవ్ర చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా పెడతామని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా, పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని, లేని పక్షంలో మున్సిపాలిటీ స్వయంగా తొలగించి, అందుకు అయ్యే ఖర్చులను అక్రమణదారుల నుంచి వసూలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన నోటీసులు రెండు మూడు రోజుల్లో సర్వ్ చేయబడతాయని ఆయన తెలియజేశారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా, సజావుగా కార్యకలాపాలు సాగించడానికి ప్రజలు, పోలీసులు సహకరించాలని ఆయన కోరారు.

# సింహాచల గిరి ప్రదర్శనదారులకు వినూత్న సేవ

**సింహాచలం పెన్ సత్తా జులై 09:**
లక్ష్మీనరసింహస్వామి(నృసింహ) స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల కాళ్లకు మర్ధన చేసి భక్తులకు ఉపసమనం కల్పించే ఉత్తమమైన ప్రత్యేక సేవ చేపట్టిన విశాఖ జిల్లా శ్రీ సత్య సాయి సేవా సంస్థలు. బుధవారం గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల కాళ్లకు మర్ధన చేస్తున్న శ్రీ సత్య సాయి సేవా సంస్థల ప్రత్యేక సేవను గవర్నమెంట్ విప్, ఎం ఎల్ ఏ గణబాబు కొనియాడారు. విశాఖ జిల్లా శ్రీ సత్య సాయి సేవా సంస్థల సింహాచలం సమితి, గోపాలపట్నం భజన మండల వారి ఆధ్వర్యంలో విశాఖ ఆరాధ్యదైవం వరాహ లక్ష్మీనరసింహ స్వామి స్వామివారి గిరి ప్రదక్షిణకు విచ్చేసిన లక్షలాది భక్తులకు వినూత్న రీతిలో ప్రత్యేక వనమూలికలతో తయారు చేయబడిన ఆయిల్ తో కాళ్లు మర్ధన చేసి, భక్తులందరికీ ఉపసమనం కల్పించే కార్యక్రమం సాయంత్రం 4గం.లకు ప్రారంభించారు. ఈ ప్రత్యేక సేవా కార్యక్రమం తే. 10.07.25దీ ఉదయం 7 గం.వర కు కొనసాగుతుంది. కాళ్లమసాజ్ కోసం పైన పేర్కొన్న ప్రత్యేక నూనెను శ్రీ సత్యసాయి సేవా సంస్థలుప్రత్యేకంగా తయారు చేయించారు. ఇటువంటి ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని విశాఖ జిల్లా శ్రీ సత్య సాయి సేవా సంస్థలు గత ఎన్నో ఏళ్లుగా నిస్వార్ధంగా ప్రేమతో అందిస్తూ వస్తున్నాయి.శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యం లో జరుగుతున్న ఈ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని గవర్నమెంట్ విప్ , ఎంఎల్ఏ గణబాబు స్వయంగా వీక్షించి గిరి ప్రదక్షిణ లో పాల్గొంటున్న లక్షలాది భక్తుల కాళ్లకు ఉపశమనం కలుగ చేయడానికి ప్రత్యేక వనమూలికలతో తయారు చేయబడిన ఆయిల్ తో సత్య సాయి భక్తులు (మగ వారు, మహిళలు కూడా) స్వయంగా కాళ్ల మర్ధన చేసి భక్తులకు ఉపసమనం కల్పించే ఉత్తమమైన, ఇంకెవరూ చేయని సేవా కార్యక్రమాన్ని అందచేస్తున్నందుకు గణ బాబు సత్య సాయి సేవా సంస్థల సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేటర్ రమణ కూడా సత్య సాయి సేవా సంస్థల సభ్యులను కొనియాడారు. భక్తులందరకు, టీ, మిర్యాల పాలు, ప్రసాదం, అల్పాహారం కూడా వీరుఏర్పాటు చేయడమైనది. ఈ సేవలుసమితి కన్వీనర్, వివిధ పదాధికారులు, అనేక మంది సత్య సాయి మహిళా, పురుష సేవాదళ్ సభ్యులతో కలిసి, టీ, బిస్కట్లు, ఉపాహారం, పానీయాలు మరియు మజ్జిగను భక్తులకు అందించారు. ఈ సేవా కార్యక్రమం లో విశాఖ జిల్లా సత్య సాయి సేవా సంస్థలకు చెందిన భక్తులు గిరి ప్రదక్షిణ మార్గంలో సీతమ్మధార, ఆరిలోవ, ఎం వి పి కాలనీ, సాగర్ నగర్ తో పాటు అనేక చోట్ల భక్తులందరకు, టీ, మిర్యాల పాలు, ప్రసాదం, అల్పాహారం కూడా అందచేస్తున్నారు. గిరి ప్రదక్షిణ భక్తుల ప్రత్యేక సేవా కార్యక్రమంలో విశాఖ జిల్లా సత్య సాయి సేవా సంస్థల సింహాచలం సమితి కన్వీనర్ అక్కు నాయుడు, సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర జాయింట్ సేవా విభాగం సమన్వయకర్త డి రాఘవ రావు, సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర, జిల్లా, సమితి, భజన మండలి పదాధికారులు, యావత్ సత్య సాయి సేవా సంస్థల సమితి, భజన మండలి కన్వీనర్లు భక్తులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరి ప్రదర్శనలో యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ భక్తులకు అల్పాహారం అందించారు.



## జనవాణి కార్యక్రమంలో సుందరపు



**యలమంచిలి పెన్ సత్తా జులై 09:**
నియోజకవర్గ జనవాణి కార్యక్రమం బుధవారం నాడు జడ్పీ గెస్ట్ హౌస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శాసనసభ్యులు సుందర్ విజయకుమార్ వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యల పై సంబంధిత అధికారులతో విజయ్ కుమార్ అక్కడే చర్చించి, కాలయాపన కాకుండా పూర్తి చేయాలని అధికారులుకు సూచించడం అర్జీదారులకు సంతోషం కలిగించింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు సుందరపు మాట్లాడుతూ ప్రతి బుధవారం నియోజకవర్గ 4 మండలాలు ఇదే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించడం జరుగుతుందని, ప్రతి బుధవారం ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎటువంటి సమస్య వచ్చినా పార్టీలతో సంబంధం లేకుండా తన దృష్టికి తీసుకువస్తే, వీలైనంత తొందరలో పూర్తి పూర్తిచేసి లబ్ధిదారులకు న్యాయం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి మండలాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం బకాయి నగదు చెల్లింపులకు 1000 కోట్లు విడుదల

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

**అమరావతి జులై 09:**
రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం కు సంబంధించి 24 గంటల్లోనే నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. గత రబీ 2024-25 సీజన్ లో రైతుల నుండి సేకరించిన వరి ధాన్యం బకాయి చెల్లింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పౌర సరఫరాల సంస్థకు 1,000 కోట్ల రూపాయలు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి ఏపి మార్క్‌ఫెడ్ కు రూ.1,000 కోట్లు రుణం అనుమతి పొందామన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏపి మార్క్‌ఫెడ్ నుండి సదరు రూ.1000 కోట్ల నగదును పౌర సరఫరాల సంస్థకు బదిలీ అయ్యాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ కు ఇప్పటికే ఉన్నటువంటి రూ.6,700 కోట్ల రుణానికి అదనంగా అదనంగా రూ.1,000 కోట్ల రుణాన్ని పొందామని తెలిపారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నగదు చెల్లింపులు రైతులకు వెనువెంటనే చేయబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.



## కొనసాగుతున్న యూరియా బారులు

**కామారెడ్డి**
జిల్లాలో యూరియా కష్టాలు కొనసాగు తున్నాయి. తాడ్వాయి సహకార సంఘం వద్ద ఉదయం నుంచే రైతులు క్యూ లైన్ కట్టారు. ఆరు బ్యాగుల యూరియా అవసరముంటే కేవలం రెండు బ్యాగులనే మాత్రమే సొసైటీలు అందజేస్తున్నాయి. ఒకే లోడు రావడంతో రైతులు ఎగబడ్డారు. భారీగా క్యూ లైన్ వుండడంతో టోకెన్ సిస్టం ద్వారా యూరియా పంపిణీ జరిపారు.

## వరకట్న వేధింపులకు పాల్పడిన నిందితులకు 1సం. జైలు, జరిమానా

### విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు.

**విజయనగరం పెన్ సత్తా జులై 09:**
మహిళా పోలీసు స్టేషనులో 2021సం. లో నమోదైన వరకట్న వేధింపుల కేసులో నిందితులు ముగ్గురికి ఒక సం. సాధారణ జైలు, రూ.51 వేలు జరిమానా విధిస్తూ విజయనగరం జె.ఎఫ్.సి.ఎం. (స్పెషల్ మొబైల్ కోర్టు) న్యాయమూర్తి కుమారి పి. బుజ్జి తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవింద రావు తెలిపారు.



విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం చినబూరాడపేట గ్రామానికి చెందిన యడ్ల మహలక్ష్మికి గజపతినగరంకు చెందిన ఎన్ని రామకృష్ణతో 2019సం. లో వివాహం జరిగిందని, వివాహ సమయంలో రూ.8 లక్షలు కట్నం, 4 తులాలు బంగారు వస్తువులను, రూ. 50 వేలు సారిసామాన్లు కానుకగా తన కన్నవారు ఇచ్చినారని, వివాహం అనంతరం భర్త ఎన్ని రామకృష్ణ, అతని తల్లిదండ్రులు చిన్నయ్య, సత్యవతిలు అదనంగా మరో రూ.2 లక్షలు కట్నంగా తీసుకురావాలని ఫిర్యాదిని శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడడంతో మహిళా పోలీసు స్టేషనులో తే. 19-07-2021 దిన ఫిర్యాదు చేసారు. యడ్ల మహాలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి మహిళా పిఎస్ ఎస్ఐ బి.గణేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, నిందితులను అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.కోర్టు విచారణలో భర్త ఎన్ని రామకృష్ణ (ఎ-1), అత్త ఎన్ని సత్యవతి (ఎ-2) మరియు మామ ఎన్ని చిన్నయ్య (ఎ-3) వరకట్న వేధింపులకు పాల్పడినట్లుగా రుజువు కావడంతో నిందితులు ముగ్గురికి ఒక సం.సాధారణ జైలు, రూ.51 వేలు జరిమానా విధిస్తూ విజయనగరం జె.ఎఫ్.ఎం.సి. (స్పెషల్ మొబైల్ కోర్టు) న్యాయమూర్తి పి.బుజ్జి తీర్పు వెల్లడించారని మహిళా పిఎస్ డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసువారి తరుపున ఎపిపి వి.విజయలక్ష్మి వాదనలు వినిపించగా, కేసును అప్పటి ఎస్ఐ బి. గణేష్ దర్యాప్తు చేయగా, కోర్టు కానిస్టేబులు వై. పూర్ణ సాక్షులను సకాలంలో కోర్టు లో హాజరుపర్చారని మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

## గన్నవరంలో జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ విస్తృత పర్యటన

**కృష్ణాజిల్లా:**
జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ బుధవారం బాపులపాడు మండలం, ఉంగుటూరు మండలాలలో విస్తృతంగా పర్యటించారు ముందుగా ఆరుగొలను, కానుమోలు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి రైతులకు తొలి సూచనలు చేశారు, అనంతరం రేమల్లె గ్రామంలో జడ్పిహెచ్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి, దాతలు ఇచ్చిన నాలుగు కంప్యూటర్లను ప్రారంభించారు. ఉంగుటూరు మండలంలో ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ రేపు జరగబోవు గవర్నర్ పాల్గొనే 6వ స్నాతకోత్సవానికి ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా పకృతి వ్యవసాయం గురించి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ రూపకల్పనలో భాగంగా జిల్లా గ్రాస్ వ్యాల్యూ పెంచడానికి నాచురల్ ఫార్మింగ్ ఒక మంచి అవకాశం.....జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ కి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఒక రైతును చూసి మిగిలిన రైతుల కూడా మారాలనే కాన్సెప్ట్ తో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. నాచురల్ వామింగ్ లో టీఎండిఏ సిస్టం 32 రకాల విత్తనాలను చేను బాగుపడాలని సారవంతం చేయడానికి వేయడం జరుగుతుంది. న్యాచురల్ ఫామింగ్ లో విత్తనాలవేర్లు భూమికి లోపలికి చోచ్చుకుని వెళతాయి. కాలువల్లో వృధాగా పెరుగుతున్న గుర్రపు డెక్కన్ నుండి ఇక్కడ ఎరువులు తయారు చేశారని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజంగా ప్రజాపాలన నడుస్తోంది

### మంత్రి జి.వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ జూలై 9**
కాంగ్రెస్ పార్టీ మంత్రులతో ప్రజలు నేరుగా కలిసి సమస్య చెప్పుకునే అవకాశం ఉండటం చాలా బాగుందని మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజంగా ప్రజాపాలన నడుస్తోందని అన్నారు. గాంధీభవన్ లో ఆయన మీడియా తో మాట్లాడుతూ..మంత్రులతో ముఖాముఖి చాలా మంచి కార్యక్రమం అని తెలియజేశారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ప్రజాస్వామ్య పాలన నడుస్తోందని, జిల్లాల్లో కూడా కలెక్టర్లు ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గ్యారంటీల అమలును పరిశీలించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 విజయవంతం చేయండి :కలెక్టర్

### బడి పండగకు ముస్తాబైన పాఠశాలలు, కళాశాలలు.

**అనకాపల్లి,పెన్ సత్తా, జూలై 09:**
జిల్లా లో ఎక్కడ చూసినా పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో పండగ వాతావరణం కనపడుతోంది. బడి పండగకు పాఠశాలన్నీ ముస్తాబైనాయి. జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పిల్లల చదువు, ఆరోగ్యం, బాగోగుల కోసం తల్లి దండ్రులు ఉపాధ్యాయులతో కలసి చర్చించడానికి సిద్ధం అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా రెండో ఏడాది పేరెంట్స్ టీచర్స్ మీట్ జరుగుతోంది. గత ఏడాది కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే జరిగిన ఈ కార్యక్రమాలు, ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో నిర్వహించడం విశేషం. జిల్లా వ్యాప్తంగా 2,232 పాఠశాల నుండి సుమారు 1, 87, 000 మంది విద్యార్థులు వారి తల్లి దండ్రులతో కలసి హాజరు కానున్నారు. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో కూడా ఈ పి టి ఎమ్ సమావేశాలు నిర్వహించనున్నారు. జిల్లాలో 134 జూనియర్ కళాశాలల నుండి 24,781 మంది విద్యార్థులు వారి తల్లి, తండ్రి తో సహా హాజరు కానున్నారు. స్వయంగా విద్యార్థులే ఆహ్వానాలను తల్లి దండ్రులకు అందించడం, ఆహ్వానంతో పాటు ఒక ఫార్మాట్ ను కూడా ఇవ్వడం , తల్లి తండ్రులు ఆ ఫార్మాట్ పై వారి అభిప్రాయాన్ని రాసి తిరిగి సమర్పించేలా రూపొందించారు. దీని ద్వారా విద్య, వసతుల పై తల్లిదండ్రుల అభిప్రాయాల్ని తెలుసుకునే అవకాశం కలుగుతుంది. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాల పై చర్చ తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల చర్చ జరుగుతుంది. టీచర్, స్టూడెంట్, పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుంది. విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు జరిపి వారి ఆరోగ్య స్థితి పై 10 న వారికీ అందించే హెూలిస్టిక్ కార్డ్స్ నందు రిమార్క్స్ కాలం లో రిపోర్ట్ చేసి తల్లిదండ్రులకు అందజేస్తారు. ఈ హెూలిస్టిక్ కార్డుల ద్వారా వారి ప్రోగ్రెస్ తో పాటు పిల్లల ఆరోగ్య పరిస్థితి ని కూడా తల్లిదండ్రులు తెలుసుకోగలుగుతారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల ద్వారా పిల్లలకు అందజేసిన యూనిఫారం లను, బూట్లను పిల్లలు తప్పకుండ ధరించి ఈ మెగా మీట్ కు రావాలని ఇప్పటికే విద్యా శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. జిల్లా వ్యాప్తంగా ఓకే సమయయానికి ఉదయం 9 గంటల నుండి తరగతి గదుల్లో ఉపాధ్యాయులతో ఇంటరాక్షన్ అనంతరం, తల్లిదండ్రులతో కలిసి మద్యాహ్న భోజనం చేస్తారు. బోజనము లో గురువారం రోజు పిల్లలకు ఏ మెనూ ఉంటుందో అదే మెనూ అందరికీ పెట్టడం జరుగుతోందన్నారు. గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నారు. అలాగే పూర్వ విద్యార్థులను, అక్కడే చదివి ఉన్నత స్థానాల్లో నిలిచిన గొప్ప వ్యక్తులను కూడా ఆహ్వానించి సన్మానించడానికి ఏర్పాట్లను గావించారు. పిల్లల లోని సృజనాత్మకతను వెలికి తీసీ పలు పోటీలను నిర్వహించడం, అలాగే తల్లి దండ్రులకు కూడా రంగోలి, టగ్ అఫ్ వార్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను కూడా అందజేయడా నికి పాఠశాల యాజమాన్యాలు ఏర్పాట్లు చేసారు. కార్యక్రమంలో తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ఈ ఏడాది థీమ్ గా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి విద్యార్థి తన తల్లి చేత పాఠశాల ఆవరణ లో కానీ, లేదా వారి ఇంటి వద్దగానీ మొక్క నాటించాలని, పెరుగుతున్న మొక్కను ప్రతి ఏడాది ఫోటో తీసి యాప్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని, అలా 3 ఏళ్ళు పాటు మొక్కను నిర్వహించ వలసి ఉంటుంది. ప్రతి తల్లికి గ్రీన్ పాస్ పోర్ట్ పుస్తకాన్ని అన్దజేస్తారు. అందులో 3 ఏళ్ళ మొక్క స్థాయి ని పేర్కొంటూ సంబంధిత హెడ్ మాస్టర్ సంతకం చేయడం జరుగుతుంది. జిల్లా స్థాయి లో ఈ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఒక కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.రికార్డు స్థాయి లో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ 2.0 నిర్వహిస్తున్నాం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్. ఈ ఏడాది మెగా టీచర్స్ పేరెంట్స్ మీట్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఒకే రోజు అన్ని పాఠశాలల్లో రికార్డు స్థాయి లో నిర్వహిస్తున్నాం. గత ఏడాది కేవలం ప్రభుత్వ పాఠశాలలలోనే నిర్వహించాం. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో కూడ నిర్వహిస్తున్నాం. గత ఏడాది కేవలం తల్లి లేదా తండ్రి ఒక్కరే పాల్గొన్నారు. ఈ ఏడాది ఇద్దరినీ తప్పనిసరిగా పాల్గోనేలా ఆహ్వానాలు పంపడం జరిగింది. విద్యా శాఖ ద్వారా కాకుండా ఇతర శాఖల ద్వారా డాక్యుమెంటేషన్ చేయించి , గిన్నిస్ రికార్డు కోసం ప్రయత్నం చేస్తున్నాం. పిల్లల, పాఠశాల భవిష్యత్తు పై జరిగే చర్చల్లో తల్లి దండ్రులంతా తప్పనిసరిగా హాజరు కావాలి. జిల్లా అంతటా జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులంతా హాజరై జయప్రదం గావించాలని ప్రకటనలో కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.



## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి మరిచి వినాశనం సృష్టించారు:సునీత

### అందుకే వారిని 11 సీట్లకే పరిమితం చేశారు.

### ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం రెండూ అందిస్తున్నాం.

**అనంతపురం పెన్ సత్తా జులై 09:**
గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం అటు ఉంచితే అంతటా వినాశనం సృష్టించారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టపాసులు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సునీత ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి గ్రామస్తులకు వివరించారు. సంక్షేమ పథకాలు అమలు పై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వంద వందనం, పింఛన్ల పెంపు పై గ్రామంలో అన్నిచోట్ల మంచి స్పందన కనిపించింది. గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు బీసి, ఎస్సీ కాలనీలను సందర్శించారు. బీసీ కాలనీలో సిసి రోడ్లు వేయాలని ఎమ్మెల్యే సునీతకు విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్మించిన సిసి రోడ్డు మధ్యలో ప్రస్తుత పంచాయతీ సర్పంచ్ పైప్ లైన్స్ కోసం తవ్వి సరిగా ప్యాచ్ వర్క్ చేయకుండా ఉన్న రోడ్డును ధ్వంసం చేసినట్లు స్థానికులు వాపోయారు. అలాగే గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం విద్యుత్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి వారం రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల అనారోగ్యంతో అక్కుల రెడ్డి అనే టీడీపీ నాయకుడు మరణించగా వారి ఇంటికి వెళ్లి అతని భార్య వెంకటలక్ష్మిని పరామర్శించారు. అనంతరం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్, చియ్యేడు సాయినాథ్ రెడ్డి ఇతర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి ప్లాంట్ ను గ్రామస్థులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి కనీసం గ్రామాల్లో మౌలిక వసతులు గురించి కూడా పట్టించు కోలేదన్నారు. తాము మొదలు పెట్టిన పనులను



కూడా ఆపేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. కమీషన్లు ఇస్తేనే పనులు చేస్తామన్నట్టుగా వారి పాలన సాగిందన్నారు. ఏడాది కాలం లోనే రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు వేయాల్సి ఉందన్నారు ఇప్ప టికే సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్నామని ఇదే నెలలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందని చెప్పారు. ఏడాది పాలన పై ప్రజల్లో పూర్తిస్థాయిలో హర్షం వ్యక్త మవుతోందని. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య తీర్చడంతో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

**ఏలూరు, పెన్ సత్తా, జూలై 09:**
ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్ ఫండ్స్) మంజూరు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యూ దిల్లీ లోని కార్యాలయంలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు విడుదల చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చర్చించారు. కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్



జైన్ నిధుల మంజూరుకు, సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తరఫున నిధుల మంజూరుకు సంబంధించి అంచనాల నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా రూపొందించి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. త్వరలో జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి విధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు.

# రోహిత్, విరాట్ రీ ఎంట్రీకి బ్రేక్

## బంగ్లాదేశ్ టూర్ వాయిదా-

భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఇష్టపడే ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మళ్లీ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టేది ఎప్పుడు అనే ప్రశ్న చాలా రోజుల నుంచి వినిపిస్తోంది. అయితే, తాజా పరిణామాలు చూస్తే వారి రీ ఎంట్రీకి ఇంకొంచెం సమయం పట్టేలా కనిపిస్తోంది. టెస్టు, టీ20 ఫార్మాట్?కు వీడ్కోలు పలికిన వీరిద్దరూ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నారు. అయితే త్వరలో జరగాల్సిన కొన్ని మ్యాచ్?లు వాయిదా పడ్డాయి.బీసీసీఐ తాజాగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం, భారత్-బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన మూడు వన్డే, మూడు టీ20 సిరీస్‌ను వాయిదా వేసింది. ఈ ఏడాది ఆగస్టు 2025లో షెడ్యూల్ చేసిన బంగ్లాదేశ్ టూర్‌ను ఇప్పుడు 2026 సెప్టెంబర్‌కు మార్చారు. ఈ నిర్ణయం రెండు బోర్డుల పరస్పర సమ్మతితో తీసుకున్నట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. "అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూళ్లను, ఇరు జట్ల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వారు పేర్కొన్నారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించగా, పూర్తి షెడ్యూల్ త్వరలోనే ప్రకటించనున్నట్లు వెల్లడించింది. అయితే స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియా జెర్సీతో మైదానంలో కనిపించి చాలా రోజులైంది. చివరగా మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడారు. ఇక బంగ్లా టూర్?లో మళ్లీ ఈ లెజండరీ ఆటగాళ్లను మైదానంలో చూస్తామనకుంటే ఊహించని విధంగా బ్రేక్ పడింది. ప్రస్తుతం ఆ దేశంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఆటగాళ్ల భద్రతా విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పట్లో ఈ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇక విరాట్, రోహిత్ వన్డే ఫార్మాట్?కు కూడా మెల్లగా దూరం కానున్నారు అనే వార్తలు కూడా ఆ మధ్య బాగా వైరల్ అయ్యాయి. కానీ, వన్డేల్లో మాత్రం 2027 వరల్డ్ కప్ గెలుపు ఆశతో కొనసాగనున్నట్లు తెలుస్తోంది. ఇక వీరికి స్పెషల్ సిరీస్‌గా భావించిన బంగ్లాదేశ్ టూర్ ఆలస్యమవడంతో ఫ్యాన్స్‌కు నిరాశ తప్పలేదు.



బంగ్లాదేశ్ టూర్ వాయిదా కారణంగా రోహిత్, కోహ్లీ ఎప్పుడు బరిలోకి దిగుతారని అభిమానులు నెట్టింట తెగ సెర్చ్ చేసేస్తున్నారు. అయితే ఈ ఇద్దరూ నవంబర్?లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే ఛాన్స్ ఉంది. ఈ టూర్‌లో మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ ఉండబోతోంది. ఈ వన్డే సిరీస్?లో రో-కో ద్వయం బరిలోకి దిగడం పక్కా! ఇక్కడ నుంచే వీరి ఫామ్ మళ్లీ ట్రాక్ లోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఒక విధంగా వరల్డ్ కప్‌కు సరైన ప్రిపరేషన్ అయ్యే అవకాశం ఇది. ఆస్ట్రేలియా గడ్డపై మళ్లీ కోహ్లీ-రోహిత్ ద్వయం నడిపించే విధానం ఎలా ఉంటుందో చూడాలి. వీటి తర్వాత దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లతో వన్డే సిరీస్‌లు కూడా ఉన్నాయి.

భవిష్యత్ షెడ్యూల్ : బంగ్లాదేశ్ టూర్ వాయిదాతో కొంతవరకు ఇండియన్ క్రికెట్ షెడ్యూల్ గందరగోళంగా మారింది. ముఖ్యంగా సీనియర్ ఆటగాళ్లు తిరిగి వచ్చే టూర్ వాయిదా కావడంతో, వారిని ఫుల్ ఫిట్‌నెస్‌లో ఎప్పుడు చూడగలమన్న అనుమానం ఉంది. ఈ వాయిదా వారికి ప్రిపరేషన్‌గా ఉపయోగపడొచ్చు. కానీ అదే సమయంలో ఈ లాంగ్ బ్రేక్ ఫిట్‌నెస్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇక విరాట్ రో-కో కాంబో ఎప్పుడు వచ్చినా అది జట్టుకు ప్రత్యేకమైన ఎనర్జీనీ తీసుకు వస్తుంది.


# లార్డ్స్‌లో టీమ్‌ఇండియా మూడో టెస్టు



టీమ్‌ఇండియా - ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమం కావడం వల్ల మూడో మ్యాచ్?పై అభిమానుల్లో మరింత ఆసక్తి నెలకొంది. జూలై 10 నుంచి లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ టెస్ట్ ప్రారంభం కానుంది. 'హోమ్ ఆఫ్ క్రికెట్'గా చెప్పుకునే ఈ మైదానం పేస్ బౌలర్లకు ఎక్కువ సహకారం అందిస్తుంది. అలాగే క్రికెట్ చరిత్రలో ఈ మైదానానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. కానీ భారత జట్టు దశాబ్దాలుగా ఇక్కడ నమోదు చేసిన విజయాల సంఖ్య తక్కువే. అయితే ఇటీవల కాలంలో మాత్రం భారత ఆటగాళ్లు ఇంగ్లాండ్ గడ్డపై అద్భుతంగా మెరిసి కొత్త చరిత్రల్ని సృష్టిస్తున్నారు.భారత జట్టు ఇప్పటి వరకు లార్డ్స్ మైదానంలో మొత్తం 19 టెస్టులు ఆడింది. ఇందులో కేవలం మూడు విజయాలు నమోదు చేయగా, నాలుగు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. మిగిలిన 12 టెస్టుల్లో భారత్ ఓటమి చవిచూసింది. ఈ గణాంకాలు చూస్తేనే ఈ మైదానంలో భారత్‌కు పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నాయో అర్థమవుతుంది. కానీ ఇందులో చెప్పుకోదగ్గ విషయం ఏంటంటే, భారత జట్టు ఇటీవల లార్డ్స్‌లో ఆడిన మూడు టెస్టుల్లో రెండు విజయం సాధించింది. 2014లో మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో భారత్ ఇంగ్లాండ్‌ను 95 పరుగుల తేడాతో ఓడించింది. 2018లో కోహ్లీ సారథ్యంలో ఓడినప్పటికీ, 2021లో మాత్రం ప్రతీకారం తీర్చుకుంది. 2021 ఆగస్టులో లార్డ్స్‌లో టీమ్‌ఇండియా ఆఖరి సారిగా విజయం సాధించింది. ఆ మ్యాచ్ చివరి రోజున ఇంగ్లాండ్‌కు 60 ఓవర్లలో 272 పరుగుల లక్ష్యం ఇచ్చిన భారత జట్టు మైదానంలో విరాట్ కోహ్లీ అద్భుతమైన కెప్టెన్సీతో జట్టులో జట్టులో జోష్ నింపాడు. ఆట మొదలయ్యే ముందు కోహ్లీ తన బౌలర్లతో 'ఇవాళ 60 ఓవర్ల పాటు వాళ్లు నరకం అనుభవించాలి' అన్న మాట పలికాడు. ఆ మాటకు నిలబడి మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరుగుతూ నాలుగు వికెట్లు తీశాడు. దీంతో ఇంగ్లాండ్ 51.5 ఓవర్లలో 120 పరుగులకే ఆలౌటైంది. ఇది భారత్‌కు లార్డ్స్‌లో అత్యంత ప్రత్యేకమైన విజయాల్లో ఒకటిగా నిలిచింది.ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో భారత్ అద్భుతంగా విజయం సాధించి సిరీస్‌ను సమం చేసింది. దీంతో ఇంగ్లాండ్ మూడో టెస్టులో తిరిగి పోటీలోకి రావాలని చూస్తోంది. లార్డ్స్ పిచ్ బౌలర్లకు సహకరించే అవకాశం ఉండటంతో ఇరు జట్లు తమ పేస్ బౌలింగ్‌పై ఎక్కువగా ఆధారపడే అవకాశముంది. ఇంగ్లాండ్ జట్టు గస్ అట్కిసన్, జోఫ్రా ఆర్చర్‌లను జట్టులోకి తీసుకొని తమ స్పీడ్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసింది. కాగా, జోఫ్రా ఇప్పటికే మొదటి టెస్టు తర్వాత జట్టుతో చేరగా, గస్ ఈ సిరీస్‌లోకి కొత్తగా ప్రవేశించాడు.సీనియర్ ఆటగాళ్ల రిటైర్మెంట్ తర్వాత యువ ఆటగాళ్లపై నమ్మకంతో ముందుకు సాగుతున్న భారత జట్టు, ఆత్మవిశ్వాసంతో లార్డ్స్ టెస్ట్‌లో బరిలోకి దిగనుంది. గత విజయాలపై నిర్మించిన పునాది, కోహ్లీ వంటి మాజీ నాయకుల మోటివేషన్ ఈ జట్టుకి ఇప్పుడు గొప్ప బలంగా మారుతోంది. లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు సిరీస్‌లో ఆధిక్యంలోకి దుసుకెళ్తుంది. మరోవైపు, భారత్ కూడా జట్టులో పలు మార్పులతో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది.

## డోప్ టెస్టులో పట్టుబడిన స్టార్ రెజ్లర్..

### నాలుగేళ్ల నిషేధం తప్పదా..!



భారత రెజ్లింగ్‌లో భావి తారగా ప్రశంసలు అందుకుంటున్న రితికా హుడా కెరీర్ ప్రమాదంలో పడింది. దేశంలో తొలి అండర్ - 23 ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించిన రీతికా .. అనూహ్యంగా డోప్ పరీక్షలో పట్టుబడింది. ఆసియా ఛాంపియన్‌షిప్స్ ముందు మార్చి 15న నిర్వహించిన టెస్టులో ఆమె విఫలం అయింది. రితికా మూత్ర నమూనాలో నిషేధిత ఎస్ 1 అనబాలిక్ ఆండ్రోజెనిక్ స్టిరాయిడ్స్ ఉన్నట్టు గుర్తించారు. దాంతో, జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ నాడా ఆమెపై నాలుగేళ్ల నిషేధం విధించే అవకాశముంది. కానీ, ప్రస్తుతానికైతే ఏడాది సస్పెన్షన్‌తో సరిపెట్టింది.

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్ అయ్యారు. సన్‌రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ వ్యవహారంలో సీఐడీ చర్యలు చేపట్టింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో వ్యక్తిని సీఐడీ అరెస్టు చేసింది. ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టిన సీఐడీ అధికారులు.. తాజాగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల కేసు సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. గత ఐపీఎల్ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్-హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం చెలరేగింది. మ్యాచ్ టికెట్లు కేటాయించలేదంటూ కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సీఏ తాళం వేసింది. ఈ ఘటనతో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్‌ను వీడిపోతామని హెచ్చరించింది. అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలే చేసింది. ఘటనపై గతంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒత్తిడి తీసుకువచ్చినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేశారని నిర్ధారణ అయ్యింది. వాస్తవానికి ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తీవ్రంగా వేధిస్తున్నాడని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. ఇలాగే చేస్తే తాము హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని హెచ్చరించింది. ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధికారులు, అధ్యక్షుడి నుంచి వేధింపులు తీవ్రమయ్యాయని.. ఇలాంటి



ప్రవర్తనను సహించమని స్పష్టం చేసింది. ఇలాగే కొనసాగితే తాము వేదికను మార్చుకునేందుకు వెనుకాడబోమని.. ఉప్పల్ స్టేడియాన్ని హోం గ్రౌండ్‌గా ఎంచుకుని మ్యాచ్‌లు ఆడటం వారికి ఇష్టం లేనట్లుగా ఉందంటూ హెచ్‌సీఏ కోశాధికారికి లేఖ సైతం రాసింది. లిఖితపూర్వకంగా చెబితే హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని.. ఈ విషయంపై బీసీసీఐకి, తెలంగాణ ప్రభుత్వం, జట్టు యాజమాన్యానికి తెలుపనున్నట్లు చెప్పింది. గత 12 సంవత్సరాలుగా హెచ్‌సీఏతో కలిసి పని చేస్తున్నామని.. గత సీజన్ నుంచి మాత్రమే ఈ సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నట్లుగా పేర్కొంది. ప్రతి సీజన్‌లో 50 కాంప్లిమెంటరీ టికెట్లు ఇస్తున్నామని.. ఈ ఏడాది వారు అదనంగా మరో 20 టికెట్లు అడుగుతున్నారని ఆరోపించింది. ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదం తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే.

## శుభ్‌మన్ గిల్ కెరీర్ బెస్ట్ ర్యాంక్

### రూట్ టాప్ ప్లేస్ గల్లంతు



టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్టు ర్యాంకింగ్స్‌లో కెరీర్ అత్యుత్తమ స్థానం దక్కించుకున్నాడు. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్న గిల్ లేటెస్ట్ టెస్టు ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకెళ్లాడు. గిల్ ప్రస్తుతం 807 రేటింగ్స్‌తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ యంగ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (886 రేటింగ్స్) టాప్‌లోకి దూసుకెళ్లాడు. రూట్‌ను వెనక్కినెట్టి బ్రూక్ అగ్రస్థానం దక్కించుకున్నాడు.

టెస్టుల్లో టాప్ 5 బ్యాటర్లు
హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్)- 886 రేటింగ్స్
జో రూట్ (ఇంగ్లాండ్)- 868 రేటింగ్స్
కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్)- 867 రేటింగ్స్
యశస్వీ జైస్వాల్ (భారత్)- 858 రేటింగ్స్
స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా)- 813 రేటింగ్స్


## ఫైనల్‌కు కాంపౌండ్ ఉమెన్స్ జట్టు

మాడ్రిడ్ : స్పెయిన్‌లో జరుగుతున్న 4వ దశ ఆర్చరీ




ప్రపంచకప్‌లో భారత మహిళల కాంపౌండ్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. జ్యోతి సురేఖ వెన్నం, ప్రతీక, పర్‌నీత్ కౌర్‌తో కూడిన భారత త్రయం.. సెమీస్‌లో 230-226తో ఇండోనేషియాపై గెలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించింది. వరల్డ్ కప్ సర్క్యూట్‌లో భారత త్రయానికి ఇది వరుసగా రెండో ఫైనల్.
అంతకుముందు భారత త్రయం.. క్వార్టర్స్‌లో 235-226తో ఎల్ సాల్వెడార్‌పై విజయం సాధించింది. ఈనెల 12న జరిగే ఫైనల్‌లో భారత ఆర్చర్లు.. చైనీస్ తైఫీ జట్టుతో తలపడనున్నారు. కాగా పురుషుల కాంపౌండ్‌లో మాత్రం భారత జట్టుకు నిరాశ తప్పలేదు. బుధవారం జరిగిన క్వార్టర్స్‌లో భారత్.. 233-234తో ఫ్రాన్స్ చేతిలో ఓడింది.

## సెమీస్‌కు సిన్నర్.. స్వియాటెక్ సైతం



లండన్ : వింబుల్డన్‌లో తొలి టైటిల్ వేటలో ఉన్న టాప్ సీడ్ యానిక్ సిన్నర్ (ఇటలీ) టైటిల్‌కు రెండు అడుగుల దూరంలో నిలిచాడు. బుధవారం సెంటర్ కోర్టులో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో సిన్నర్.. 7-6 (7/2), 6-4, 6-4తో పదో సీడ్ బెన్ షెల్టన్ (యూఎస్)ను ఓడించి వరుసగా రెండోసారి ఈ టోర్నీ సెమీస్‌కు అర్హత సాధించాడు. మహిళల సింగిల్స్‌లో సెమీఫైనల్స్ బెర్తులు ఖరారయ్యాయి. బుధవారం ముగిసిన క్వార్టర్స్ మ్యాచ్‌లలో పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్, స్విట్జర్లాండ్ బామ బెలిందా బెంచిచ్ తమ ప్రత్యర్థులను మట్టికరిపించి సెమీస్ చేరారు. స్వియాటెక్.. 6-2, 7-5తో 19వ సీడ్ సమ్సనోవను వరుస సెట్లలో చిత్తు చేసింది. ఈ టోర్నీలో సెమీస్ చేరడం స్వియాటెక్‌కు ఇదే ప్రథమం. ఇక మరో పోరులో అన్‌సీడెడ్ బెలింద.. 7-6 (7/3), 7-6 (7/2)తో రష్యాకు చెందిన 18 ఏండ్ల మిర్రా ఆండ్రీవాను ఓడించి లాస్ట్ 4కు చేరుకుంది.

## గడ్డం నెరిసింది..

లండన్: టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తన టెస్టు రిటైర్మెంట్‌పై తొలిసారి స్పందించాడు. 'యూ వీ కెన్' ఫౌండేషన్ నిధుల సమీకరణ కోసం దిగ్గజ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న కోహ్లీ పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నాడు. 'రెండు రోజుల క్రితం గడ్డానికి రంగు వేసుకున్నాను. ప్రతీ నాలుగు రోజులకోసారి గడ్డానికి కలర్ వేసుకోవాల్సి వస్తుందంటేనే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు' అని అన్నాడు. అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ సరిగ్గా రెండు నెలల క్రితం కోహ్లీ.. టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలికాడు.

PEN SATTA
Telugu Daily

పెన్ సత్తా
RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు...

గురువారం 10-07-2025



## వాళ్లిద్దరితో నటించడం మర్చిపోలేని అనుభవం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న సినిమాల్లో 'వార్ 2' ఒకటి. అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మేయిన్ రోల్స్‌లో నటించారు. కియారా అడ్వాణీ హీరోయిన్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. గ్లోబంతా దీనిని ఎప్పుడు చూస్తుందా అని అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యే ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను కియారా షేర్ చేశారు. హృతిక్- ఎన్టీఅర్‌తో మూవీలో నటించడం తనకు మర్చిపోలేని అనుభూతి అని చెప్పారు. "అ విషయంలో మీరెంత ఆతృతగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీమ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసింది" అని కియార పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్, హృతిక్ ఎనర్జీ తననెంతో అట్రాక్ట్ చేసిందని తెలిపారు. తాను ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ సినిమా 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.

## ట్రైలర్ లేకుండానే కూలీ విడుదల !




రజనీకాంత్ లీడ్ రోల్ లో ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం కూలీ. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తమిళనాడు చరిత్రలోనే ఈ మూవీ భారీ ఓపెనింగ్ రాబట్టే సినిమా అని బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు చెప్పుకుంటున్నారు. పాజిటివ్ టాక్ వస్తే.. రజనీకాంత్ మేనియా ముందు పోటీలో ఉన్న "వార్ 2" వంటి సినిమాలు కూడా ఏమాత్రం నిలబడలేవని అభిమానులు విశ్వసిస్తున్నారు. కోలీవుడ్ చిత్రరంగంలోనే కూలీ మొదటిసారి వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉన్న చిత్రం అనే నమ్మకంతో ఈ సినిమా పై అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అయితే భారీ బజ్ సెట్ చేయడానికి సన్ పిక్చర్స్ సంస్థ కొన్ని సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా, సన్ పిక్చర్స్ కూలీ చిత్రంకి సంబంధించి ఎలాంటి టీజర్ లేదా ట్రైలర్ విడుదల చేయకుండా డైరెక్ట్‌గా సినిమా రిలీజ్ చేయాలని అనుకుంటుందట. ఇదే నిజమైతే మాత్రం రిలీజ్ డేట్ దగ్గర పడే కొద్దీ హైప్ ఎక్కడికో వెళ్ళిపోతుంది. ఈ నిర్ణయంతో దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరియు సన్ పిక్చర్స్ బృందం మధ్య కొన్ని చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి స్టార్ కాంబో ఉన్నప్పుడు ప్రచారం అవసరం లేదేని మేకర్స్ భావిస్తున్నారట. ట్రైలర్ అన్నది సినిమా పట్ల భోజనానికి ముందు పెట్టే సలాడ్ లాంటిది, అంటే ప్రేక్షకుల ఎగ్జైట్‌మెంట్‌ను మరింత పెంచుతుంది. కానీ, కూలీ టీజర్ కూడా రిలీజ్ చేయకపోవడం వెనుక సన్ పిక్చర్స్ సాహసోపేత నిర్ణయమే తీసుకుంటుంది అని అంటున్నారు. ఇక కూలీ కోసం జూలై నెలాఖరున చెన్నై నెహ్రూ స్టేడియంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ వేడుకలో టీజర్ లేదా ట్రైలర్ విడుదల చేసే అవకాశం ఉందా అన్నది చూడాలి. మరోవైపు, ఆగస్ట్ 7 హైదరాబాద్ లో కూడా ఒక వేడుకను ప్లాన్ చేస్తున్నారు. అయితే బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు మాత్రం టీజర్ లేదా ట్రైలర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు, ఎందుకంటే చిత్రానికి తగిన ప్రమోషన్ ఉండాలి అని వారు అభిప్రాయపడుతున్నారు.

## నటి అనుమానాస్పద మృతి..



పాకిస్థాన్‌కు చెందిన నటి , మోడల్ హుమైరా అస్గర్ అలీ అనుమానాస్పద స్థితిలో మరణించారు. ప్రస్తుతం ఆమె వయసు 30 ఏళ్లు. కరాచీ లోని తన ఫ్లాట్‌లో శవమై కనిపించారు. పాకిస్థాన్ మీడియా కథనాల ప్రకారం.. కరాచీలోని డిఫెన్స్ ఏరియాలో అస్గర్ గత కొన్ని సంవత్సరాలుగా ఒంటరిగానే నివసిస్తోంది. గత మూడు వారాలుగా ఆమె స్థానికులకు కనిపించలేదు. గత రాత్రి నటి ఫ్లాట్ నుంచి దుర్వాసన వస్తుండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు డోర్ కొట్టగా.. సమాధానం లేదు. దీంతో లోపలికి వెళ్లి చూడగా.. నటి శవమై కనిపించింది. పోలీసులు ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అమె మృతిపై ఎలాంటి అనుమానాలూ లేవని, సహజ మరణం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, అస్గర్ అలీ రియాలిటీ టీవీ సిరీస్ తమాషా ఘర్, జలైబీ చిత్రంలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.

## ఆగస్ట్ నుండి మహాభారత్ పనులు..

ప్రస్తుతం ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మైథలాజికల్ సినిమాల పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది. 'రామాయణం', 'కార్తికేయ', 'ఆదిపురుష్' వంటి సినిమాలకి వచ్చిన స్పందన చూస్తే, ప్రేక్షకులు తిరిగి పౌరాణిక చిత్రాలవైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. తాజాగా ఈ ట్రెండ్‌ను ఫాలో అవుతూ, బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారతం' ను అధికారికంగా ప్రకటించారు. ఆంగ్ల పత్రికకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ మాట్లాడుతూ, "ఒకే సినిమాతో మహాభారతం వంటి లోతైన కథను చూపడం సాధ్యం కాదు. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను సిరీస్ రూపంలో రూపొందించబోతున్నాం. ఆగస్టు నుంచి పనులు ప్రారంభిస్తాం, అని తెలిపారు. ఈ కథను చెప్పడం ఎంతో క్లిష్టమైందని, కానీ తనకిది జీవితకాల లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లో అమీర్ ఖాన్ శ్రీకృష్ణుడు లేదా అర్జునుడిగా కనిపిస్తారా? అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చారు. "ఈ ప్రాజెక్ట్‌లో స్టార్ నటులు ఎవ్వరూ ఉండరు. పాత్రలే నిజమైన హీరోలు. పూర్తిగా కొత్త నటులతోనే సినిమా రూపొందుతుంది," అని స్పష్టం చేశారు. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, అమీర్ చేసే ప్రయోగాలకు ఇది నిదర్శనం. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మహాభారతం సిరీస్‌ను కనీసం ఐదు భాగాలుగా తెరకెక్కించే ప్లాన్ ఉందని, ప్రతి భాగానికి సుమారు రూ. 1,000 కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నట్లు సమాచారం. మొత్తం ప్రాజెక్ట్‌కు రూ. 5,000 కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్ట్ కోసం అమీర్ ఖాన్ తన 'అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్' తో పాటు, అంతర్జాతీయ స్టూడియోలు కూడా భాగస్వాములవుతాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్ స్క్రిప్టింగ్ పనులు చాలా కాలంగా జరుగుతున్నాయి. ప్రముఖ రచయితలు, టెక్నికల్ టీమ్స్ ఈ కథను ఆధునికీకరించేందుకు శ్రమిస్తున్నారు. పాత్రల డెప్త్, ఇతిహాస విలువలను కాపాడుతూ.. సాంకేతికంగా అత్యున్నత స్థాయిలో సినిమా ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ భారత సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక అమీర్ ఖాన్ చివరిగా 'సితారే జమీన్ పర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ చిత్రంకి మంచి స్పందన లభించింది. రూ. 200 కోట్ల క్లబ్ దిశగా అడుగులు వేస్తోంది.



## ఫోన్‌కి బాగా అలవాటు పడ్డా..



టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత ఇటీవల సినిమాల కన్నా తన పర్సనల్ విషయాలతో ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. సోషల్ మీడియాలో పలు ఆసక్తికర పోస్ట్‌లు పెడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రీసెంట్‌గా రాజ్‌తో సన్నిహితంగా ఉన్న పిక్స్ షేర్ చేసి హాట్ టాపిక్ అయింది .కొంత కాలంగా ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారాలు జరుగుతున్న సమయంలో సమంత షేర్ చేస్తున్న పిక్స్ మరిన్ని అనుమానాలు కలిగిస్తున్నాయి. ఇక ఇదిలా ఉంటే సమంత ఇటీవల తన ఆరోగ్యం, వ్యక్తిగత మార్పుల గురించి ఓ స్పెషల్ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. టేక్ 20 హెల్త్ అనే వేదికపై జరిగిన "బయోహ్యాకింగ్ చిట్ చాట్"లో భాగంగా ఆమె తన గతంలో ఎదుర్కొన్న మానసిక, శారీరక సమస్యలు, వాటిని ఎలా అధిగమించిందన్న విషయాలను అందరితో పంచుకున్నారు. సమంత వెల్లడించిన వివరాల ప్రకారం, ఓ సమయంలో తాను ఫోన్‌కు బాగా అలవాటుపడ్డానని, అది తనపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. ఫోన్ లేకుండా ఉండలేనంతగా అడిక్ట్ అయ్యాను. ఒక టాక్సిక్ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లే ఫీలయ్యాను అని పేర్కొన్నారు. ఆ అలవాటు నుంచి బయటపడేందుకు తాను 'డిజిటల్ డిటాక్స్' చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఫోన్, సోషల్ మీడియా, ఇతరులతో టచ్ లేకుండా మూడు రోజుల పాటు పూర్తిగా ఒంటరిగా ఉన్నాను. ఆ టైం లో నన్ను నేను రీసెట్ చేసుకున్నాను అని సమంత వివరించారు. అలా కొన్నిరోజులపాటు చేశాక ఎంతో మారాను అంటూ చెప్పుకొచ్చింది సమంత. ఆరోగ్య సమస్యల వలన కొంతకాలం సినిమాలకు విరామం ఇచ్చిన సమంత, ఇప్పుడు తిరిగి సినిమాల్లో అడుగుపెట్టడమే కాకుండా నిర్మాతగా, వ్యాపార రంగాల్లో కూడా రాణిస్తున్నారు. సమంత నిర్మాణంలో వచ్చిన శుభం అనే చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమాతో పాటు రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ చేస్తుంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com